ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

CELEBRATING 11TH YEAR ANNIVERSARY

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 47 పేజీలు :12 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కాకినాడ | శుక్రవారం 24 అక్టోబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :9 ISSUE : 47 PAGES :12 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : KAKINADA | FRI 24 OCTOBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# టెక్ హబ్‌గా ఏపీ,

## ఇంధన రంగంలో అపార అవకాశాలు...

- అబుదాబిలో రెండో రోజు పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు
- ఇంధన, టెక్నాలజీ రంగాలపై ప్రధానంగా దృష్టి
- ఏడీఎన్‌ఓసీ, జీ42 సంస్థల ప్రతినిధులతో కీలక భేటీలు
- ఏపీని టెక్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతామని వెల్లడి
- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం
- విశాఖ భాగస్వామ్య సదస్సుకు రావాలని పిలుపు





**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు తన యూఏఈ పర్యటనను వేగవంతం చేశారు. పర్యటనలో భాగంగా రెండో రోజైన గురువారం, అబుదాబిలో ఇంధన, టెక్నాలజీ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులతో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ భేటీలు జరిగాయి. ముఖ్యంగా, అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ (ఏడీఎన్‌ఓసీ) ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించారు.దక్షిణాసియాకు చేరువగా సుదీర్ఘ సముద్ర తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్... ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు అత్యంత అనుకూలమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ రంగంలో పెట్టుబడులకు ఏపీలో విస్తృతంగా అవకాశాలు ఉన్నాయని అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులకు వివరించారు.

యూఏఈ పర్యటనలో భాగంగా రెండో రోజు గురువారం అబుదాబీలో అల్ మైరాహ్ ఐలాండ్‌లోని ఏడీజీఏ స్క్వేర్‌లో ఏడీఎన్‌ఓసీ గ్లోబల్ ట్రేడింగ్ ప్రతినిధి అహ్మద్ బిన్ తలిత్‌తో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఈ భేటీలో పెట్రోకెమికల్, ఇంధన, ఎల్ఎన్‌జీ, గ్యాస్ ప్రాసెసింగ్, పోర్ట్ లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అవకాశాలు గురించి చర్చించారు. కృష్ణపట్నం, మచిలీపట్నం, రామాయపట్నం, కాకినాడ వంటి పోర్టుల సమీపంలో పెట్రో కెమికల్, ఎనర్జీ రంగాల పెట్టుబడులకు అనువుగా ఉంటాయని సీఎం అన్నారు. ఏడీఎన్‌ఓసీ – ఆంధ్రప్రదేశ్ మధ్య సాంకేతిక సహకారం పైనా స్పష్టమైన రోడ్‌మ్యాప్ సిద్ధం చేయాలని భేటీలో ఇరువురు నిర్ణయించారు.

**అబుదాబీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్‌తోనూ భేటీ**

అబుదాబీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ అహ్మద్ జాసిమ్ అల్ జాబీతో, జీ 42 సీఈఓ మాన్సూర్ అల్ మాన్సూరీతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఏపీ పయనిస్తోందని, రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు జనవరి నుంచి అందుబాటులోకి వస్తున్నాయని సీఎం తెలిపారు. కొత్త అవకాశాలకు, ఇన్నోవేషన్‌కు అమరావతి కేంద్రంగా ఉంటుందన్నారు.

విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో జరిగే భాగస్వామ్య సదస్సుకు రావాలని ఈ సందర్భంగా వారిని సీఎం ఆహ్వానించారు. కృత్రిమ మేధస్సు, క్లౌడ్ కంప్యూటింగ్, హెల్త్‌టెక్ రంగాల్లో నూతన ఆవిష్కరణలపై

వివరాలు 2లో..

## ఏపీ ఆరోగ్య విద్యలో కొత్త శకం..

### టాస్మానియా వర్సిటీతో మంత్రి లోకేశ్ కీలక చర్చలు

- ఫార్మసీ, పారామెడికల్ కోర్సుల అభివృద్ధికి టాస్మానియా వర్సిటీతో చర్చలు
- గ్రామీణ ఆరోగ్యం, తాగునీటిపై ఉమ్మడి పరిశోధనలకు ప్రతిపాదన
- ఏపీ విద్యార్థులకు ఆస్ట్రేలియాలో ప్లేస్‌మెంట్ కోసం ప్రత్యేక స్కిల్ ప్రోగ్రామ్స్
- విశాఖలో గ్లోబల్ సెంటర్ ఏర్పాటు చేయాలని బుపా సంస్థకు లోకేశ్ ఆహ్వానం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన బుపా యాజమాన్యం



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మసీ, పారామెడికల్ విద్యారంగాలను అంతర్జాతీ య ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

వివరాలు 2లో..

## బీహార్ సీఎం అభ్యర్థిగా తేజస్వి యాదవ్



- బీహార్ మహాకూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్
- సీట్ల పంపకాలపై ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య వీడిన ప్రతిష్టంభన
- రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ అధికారిక ప్రకటన
- కూటమిలో ఆర్జేడీకి 143 అసెంబ్లీ స్థానాలు ఖరారు
- డిప్యూటీ సీఎం అభ్యర్థిగా ముఖేశ్ సహానీ పేరు ప్రకటన
- కాంగ్రెస్ అధిష్టానం జోక్యంతో వివాదానికి తెర

వివరాలు 2లో..

## పుతిన్‌తో చర్చలు బాగుంటాయి... కానీ, ఫలితం మాత్రం ఉండదు

### డొనాల్డ్ ట్రంప్ అసహనం



- రష్యాకు చెందిన రెండు అతిపెద్ద ఆయిల్ కంపెనీలపై అమెరికా కొత్త ఆంక్షలు
- శాంతి చర్చల్లో పురోగతి లేకపోవడమే ప్రధాన కారణం
- రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో జరగాల్సిన భేటీని రద్దు చేసుకున్న ట్రంప్

**పెన్ పవర్ డెస్క్:**ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు శాంతి చర్చల విషయంలో ముందుకురాని రష్యాపై అమెరికా తన వైఖరిని కఠినతరం చేసింది. రష్యా

వివరాలు 2లో..

## కలకలం రేపుతున్న తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి వాట్సాప్ స్టేటస్

- తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి, ఎంపీ కేశినేని చిన్ని మధ్య భగ్గుమన్న విభేదాలు
- టికెట్ కోసం చిన్ని అనుచరులకు డబ్బులిచ్చానంటూ కొలికపూడి సంచలన ఆరోపణ
- బ్యాంకు స్టేట్‌మెంట్‌ను వాట్సాప్ స్టేటస్‌గా పెట్టిన ఎమ్మెల్యే
- వివాదంపై దృష్టి సారించిన టీడీపీ అధిష్టానం
- ఇద్దరు నేతలను మంగళగిరికి పిలిచిన పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు
- నేడు తేలనున్న కొలికపూడి-చిన్ని వివాదం



వివరాలు 2లో..

## పాకిస్థాన్‌లో హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై రగడ... ఎందుకీ వ్యతిరేకత?

- గర్భాశయ క్యాన్సర్ నివారణకు పాకిస్థాన్‌లో భారీ వ్యాక్సినేషన్ కార్యక్రమం
- 9 నుంచి 14 ఏళ్లలోపు బాలికలకు హెచ్‌పీవీ టీకా పంపిణీ
- వ్యాక్సిన్‌పై సోషల్ మీడియాలో తీవ్రంగా వ్యాపించిన అపోహలు, వదంతులు
- ప్రజల్లో నమ్మకం కలిగించేందుకు కూతురికి టీకా వేయించిన ఆరోగ్య మంత్రి
- మంత్రి చర్యతో తగ్గిన వ్యతిరేకత, పెరిగిన టీకాల పంపిణీ




వివరాలు 2లో..

## జగన్ సంబంధం లేని విషయాల్లో క్రెడిట్ కొట్టేసే ప్రయత్నం చేస్తున్నారు

- జగన్ ప్రెస్ మీట్ లో చేసిన వ్యాఖ్యలపై సోమిరెడ్డి ఘాటు విమర్శలు
- గూగుల్ తెచ్చానని క్రెడిట్ కొట్టేస్తున్నారని ఆరోపణ
- నకిలీ మద్యం వ్యవహారంలో జగన్‌దే కీలక పాత్ర అని ఆరోపణ
- మద్యం బాటిల్ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాలని సవాల్
- రుషికొండ ప్యాలెస్ కట్టుకుని భోగాపురంపై మాట్లాడతారా అని ప్రశ్న

వివరాలు 2లో..



## పలు దేశాల్లో ప్రభుత్వాలను కూల్చేస్తున్న జెన్ జీ...

### ఇండియాలో ఎందుకు మౌనంగా ఉంది?



- నేపాల్, బంగ్లాదేశ్‌లలో ప్రభుత్వాలను కూల్చేసిన యువత
- భారత్‌లో మాత్రం మౌనంగానే ఉంటున్న 37 కోట్ల మంది జెన్ జీ యువత
- 'దేశద్రోహి' ముద్ర, ఉద్యోగాల భయాలే ప్రధాన కారణాలు
- కులం, ప్రాంతం, భాషల వారీగా విడిపోయిన యువత
- భారత్‌లో భారీ యువ ఆందోళనలు కష్టమంటున్న నిపుణులు

వివరాలు 2లో..

## వర్ష ప్రభావిత జిల్లాలకు నిధుల విడుదల...

### దుబాయ్ నుంచి సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- దుబాయ్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు
- అక్కడి నుంచే భారీ వర్షాలపై సమీక్ష
- నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ. 2 కోట్ల చొప్పున నిధులు
- మిగతా జిల్లాలకు కోటి రూపాయల చొప్పున కేటాయింపు
- తక్షణమే విడుదల చేయాలని అధికారులకు ఆదేశం
- మంత్రులు, సీఎస్, కలెక్టర్లతో సీఎం టెలీకాన్ఫరెన్స్



వివరాలు 2లో..

## హైదరాబాద్‌ను ముంచెత్తిన వాన... స్తంభించిన జనజీవనం



- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఉరుములతో కూడిన భారీ వర్షం
- రోడ్లన్నీ జలమయం కావడంతో ట్రాఫిక్ జామ్
- కూకట్‌పల్లి, అమీర్‌పేట్, జూబ్లీహిల్స్‌లో కుండపోత వాన
- మరో గంటలో మరిన్ని ప్రాంతాలకు వర్ష సూచన జారీ
- అవసరమైతేనే బయటకు రావాలని ప్రజలకు పోలీసుల సూచన

వివరాలు 2లో..

## బాలకృష్ణపై జగన్ సంచలన ఆరోపణలు.. అసెంబ్లీకి తాగి వచ్చారంటూ ఫైర్!

- అసెంబ్లీలో బాలయ్య వ్యాఖ్యలపై స్పందించిన జగన్
- బాలకృష్ణ తాగి మాట్లాడారంటూ సంచలన ఆరోపణలు
- ఆయన మానసిక ఆరోగ్యంపై అనుమానాలున్నాయని వ్యాఖ్య
- తాగి మాట్లాడే వ్యక్తిని ఎలా అనుమతిస్తారని ప్రశ్న
- అనుమతించిన స్పీకర్‌కు బుద్ధి లేదంటూ తీవ్ర విమర్శలు



**పెన్ పవర్ డెస్క్:**మెగాస్టార్ చిరంజీవిపై ఏపీ అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యల దుమారం కొనసాగుతోంది. ఈ వ్యవహారంపై వైసీపీ అధినేత జగన్ ఘాటుగా స్పందించారు. బాలకృష్ణ అసెంబ్లీకి మద్యం సేవించి వచ్చారని, ఆయన మానసిక స్థితి సరిగా లేదని సంచలన ఆరోపణలు చేశారు.బాలకృష్ణ వ్యాఖ్యలు, పవన్ కల్యాణ్ మౌనంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ జగన్ తీవ్ర స్థాయిలో

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

## కలకలం రేపుతున్న తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి వాట్సాప్ స్టేటస్

అధికార తెలుగుదేశం పార్టీలో ఓ కొత్త వివాదం కలకలం రేపుతోంది. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని (శివనాథ్), తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మధ్య ఉన్న విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఎన్నికల టికెట్ కోసం ఎంపీ అనుచరులకు తాను డబ్బులు ఇచ్చినట్లు ఎమ్మెల్యే కొలికపూడి స్వయంగా ఆరోపించడం, అందుకు సంబంధించిన బ్యాంకు స్టేట్‌మెంట్‌ను తన వాట్సాప్ స్టేటస్‌గా పెట్టడం తీవ్ర చర్చనీయాంశమైంది. టీడీపీ టికెట్ కోసం కేశినేని చిన్ని రూ.5 కోట్లు అడిగారని కొలికపూడి ఆరోపించారు. ఎమ్మెల్యే టికెట్ కోసం డబ్బు ఇచ్చానంటూ, ఆ మేరకు బ్యాంక్ స్టేట్ మెంట్‌ను తన వాట్సాప్ స్టేటస్ గా పెట్టారు. అయితే ఈ వివాదంపై టీడీపీ అధినాయకత్వం దృష్టి సారించింది. రేపు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో దీనిపై పంచాయితీ చేయనున్నారు. రేపు పార్టీ కార్యాలయానికి రావాలంటూ ఎమ్మెల్యే కొలికపూడిని, ఎంపీ చిన్నిని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పిలిచారు. పల్లా ఇద్దరితో చర్చించిన అనంతరం, ఈ వివాదాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి తగిన నిర్ణయం తీసుకోనున్నారు.

## పుతిన్‌తో చర్చలు బాగుంటాయి... కానీ, ఫలితం మాత్రం ఉండదు

- మొదటి పేజి తరువాయి

ఆర్థిక వ్యవస్థకు జీవనాధా రమైన రెండు అతిపెద్ద చమురు కంపెనీలపై కొత్త ఆంక్షలను విధిస్తున్నట్లు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై ఒత్తిడి పెంచి, ఆయన్ను చర్చల వేదికపైకి తీసుకురావడమే ఈ చర్యల ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేసింది. ఈ ప్రకటన వెలువడటానికి ఒక రోజు ముందే, పుతిన్‌తో బుడాపెస్ట్‌లో జరగాల్సిన సమావేశాన్ని నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు. "పుతిన్‌తో మాట్లాడిన ప్రతిసారీ చర్చలు బాగానే సాగుతాయి, కానీ అవి ఎక్కడికీ దారితీయడం లేదు" అని ట్రంప్ తన అసహనాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటివరకు సంయమనం పాటిస్తూ వచ్చిన ట్రంప్ సర్కార్, ఒక్కసారిగా ఈ కఠిన నిర్ణయం తీసుకోవడం ఆయన విదేశాంగ విధానంలో వచ్చిన పెద్ద మార్పుగా నిపుణులు విశ్లేషిస్తున్నారు. అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ మాట్లాడుతూ, "ఈ అర్థంలేని యుద్ధాన్ని ముగించడానికి పుతిన్ నిరాకరిస్తున్నందువల్లే ఈ ఆంక్షలు అవసరమయ్యాయి" అని తెలిపారు. రష్యాకు చెందిన రాస్‌నెఫ్ట్, లుకాయిల్ అనే ఈ రెండు కంపెనీలు రష్యా యుద్ధ యంత్రాంగానికి నిధులు సమకూరుస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ రెండు కంపెనీలు రోజుకు 3.1 మిలియన్ బ్యారెళ్ల చమురును ఎగుమతి చేస్తాయి. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ స్వాగతించారు. ఇది అమెరికా నుంచి వచ్చిన మంచి సంకేతం అని, ఇతర దేశాలు కూడా ఇలాగే ఒత్తిడి పెంచితే కాల్పుల విరమణ సాధ్యమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గతవారమే బ్రిటన్ కూడా ఇదే తరహా ఆంక్షలను ప్రకటించగా, యూరోపియన్ యూనియన్ సైతం రష్యా నుంచి దిగుమతయ్యే సహజ వాయువుపై నిషేధం విధించింది. ఈ పరిణామాలపై స్పందించిన రష్యా, ఇటువంటి చర్యలు ప్రపంచ ఇంధన సరఫరాలకు అంతరాయం కలిగిస్తాయని, చర్చల ప్రక్రియను మరింత క్లిష్టతరం చేస్తాయని హెచ్చరించింది. కాగా, గత శుక్రవారం వైట్‌హౌస్‌లో ట్రంప్‌తో సమావేశమైన జెలెన్‌స్కీ, రష్యా భూభాగంలోకి చొచ్చుకెళ్లి దాడులు చేసేందుకు వీలుగా సుదూర లక్ష్యాలను ఛేదించే టోమాహాక్ క్షిపణులను అందించాలని కోరగా, ట్రంప్ నిరాకరించారు. అయితే, ఆంక్షల విషయంలో మాదిరిగానే భవిష్యత్తులో క్షిపణులపై కూడా ట్రంప్ తన మనసు మార్చుకోవచ్చని జెలెన్‌స్కీ సూచనప్రాయంగా తెలిపారు. మరోవైపు, ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై రష్యా దాడులు కొనసాగుతూనే ఉన్నాయి.

## టెక్ హబ్‌గా ఏపీ, ఇంధన రంగంలో అపార అవకాశాలు...

- మొదటి పేజి తరువాయి

పనిచేస్తున్న జీ 42 ఇంటర్నేషనల్ సంస్థను ఏఐ డేటా సెంటర్లు, ఇన్నోవేషన్ ల్యాబ్స్, స్మార్ట్ గవర్నెన్స్ టెక్నాలజీని రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు స్వాగతించారు.

**టెక్ కంపెనీ ప్రతినిధులతో నెట్వర్క్ లంచ్**

అనంతరం అబుదాబీలోని పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం నెట్వర్క్ లంచ్ సమావేశంలో పాల్గొంది. దీనిలో జీ 42 సీఈవో మనుకుమార్ జైన్, ఏడీఐసీ గ్లోబల్ హెడ్ లలిత్ అగర్వాల్, ఐహెచ్‌సీ సీఈవో అజయ్ భాటియా, డబ్ల్యుఐవో బ్యాంక్ సీఈవో జయేష్ పాటిల్, పాలిగాన్ మార్ఫిక్ సీఈవో జయంతి కనాని, ట్రక్కర్ సీఈవో గౌరవ్ బిశ్వాస్, పాలసీ బజార్ గ్రూప్ సీఈవో యశిష్ దహియా, ఇన్స్యూరెన్స్ మార్కెట్ సీఈవో అవినాష్, ఇన్నార్ట్స్ సీఈవో అజార్ ఇక్బాల్, జీఐఐ సీఈవో పంకజ్ గుప్తా, నూన్ సీఈవో ఫరాజ్ ఖలీద్, ఇన్సెప్షన్ సీఈవో ఆశీష్ కోషి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశానికి టెక్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దే లక్ష్యాన్ని వారికి వివరించారు. రాష్ట్రంలో డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-మెషిన్ లెర్నింగ్, ఫిన్ టెక్, హెల్త్ టెక్, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ గవర్నెన్స్ వంటి రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను సూచించారు. త్వరలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఏపీలో ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. యూఏఈలో టెక్నాలజీ ఆధారిత కంపెనీలతో సంయుక్త వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేసి ఏపీలో భవిష్యత్ ప్రాజెక్టులను వేగంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్‌తో పాటు పరిశ్రమలశాఖ, ఈడీబీకి చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జగన్ సంబంధం లేని విషయాల్లో క్రెడిట్ కొట్టేసే ప్రయత్నం చేస్తున్నారు

వైసీపీ అధినేత జగన్ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలపై టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ తీరు "పాపాలు చేసేవాళ్లు నీతులు చెప్పినట్లుగా" ఉందని సోషల్ మీడియా వేదికగా ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో జరిగిన అనేక వ్యవహారాలకు బాధ్యత వహించకుండా, సంబంధం లేని విషయాల్లో క్రెడిట్ కొట్టేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. "పాపాలు చేసేవాళ్లు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉంది. జగన్ ప్రెస్ మీట్‌లో చేసిన కామెంట్లు వింటే, ఏదో నీతులు చెప్పినట్టుగానే ఉన్నాయి" అని సోమిరెడ్డి తన విమర్శలకు పదును పెట్టారు. గూగుల్ డేటా సెంటర్ విషయంలో జగన్ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నారని ఆయన ఆరోపించారు. "గతంలో అదే డేటా సెంటర్‌ను ఒక గోడౌన్ మాత్రమేనని, అక్కడ అంత సీన్ లేదని తమ సొంత పత్రిక సాక్షిలో కథనాలు రాయించారు. ఇప్పుడు అదే ప్రాజెక్టును తానే తెచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇలా మాట్లాడటానికి సిగ్గు, బుద్ధి ఉండాలి" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. గతంలో కియా మోటార్స్‌ను తన తండ్రే తెచ్చారని చెప్పిన జగన్, ఇప్పుడు గూగుల్ క్రెడిట్ కూడా తానే కొట్టేయాలని చూస్తున్నారని విమర్శించారు. పెట్టుబడులను ఆకర్షించడం చేతకాక, జాకీ వంటి డ్రాయర్ల కంపెనీని కూడా వెళ్లగొట్టిన ఘనత జగన్‌దని సోమిరెడ్డి ఆరోపించారు. నకిలీ మద్యం వ్యవహారంపై కూడా సోమిరెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న నకిలీ మద్యం దందాలో జగన్ పాత్ర ఉందని, దానిని కప్పిపుచ్చుకునేందుకే సంబంధం లేదని బుకాయిస్తున్నారని అన్నారు. "జగన్-జోగి రమేశ్-జనార్దన్ రావు కాంబినేషన్‌లో నకిలీ మద్యాన్ని తయారు చేయించి, ప్రజాధనాన్ని గుటుక్కున మింగింది చాలక ఇంకా పిచ్చి కబుర్లు చెబుతారా?" అని ప్రశ్నించారు. మద్యం బాటిళ్లపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే వాస్తవాలు బయటకు వస్తాయని, ఈ నిజాన్ని ప్రజల నుంచి పక్కదారి పట్టించేందుకే జగన్ దానిని డైవర్షన్ అంటున్నారని మండిపడ్డారు. ఆ క్యూఆర్ కోడ్‌ను దుకాణదారులే కాకుండా వినియోగదారులు, కావాలంటే జగన్ కూడా స్కాన్ చేసి నిజానిజాలు తెలుసుకోవచ్చని సవాల్ విసిరారు. అభివృద్ధి విషయంలో జగన్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని సోమిరెడ్డి విమర్శించారు. "భోగాల కోసం రుషికొండపై ప్యాలెస్ కట్టుకున్న పెద్ద మనిషి, ఇప్పుడు భోగాపురం ఎయిర్‌పోర్టు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది" అని అన్నారు. జగన్ తీరును గమనిస్తుంటే, "ఇన్నాళ్లూ జగన్‌ను సగం పిచ్చోడనుకున్నాం, కానీ ఇప్పుడు పూర్తి పిచ్చోడని స్పష్టంగా అర్థమైంది" అంటూ సోమిరెడ్డి తన ట్వీట్‌ను ముగించారు.

# ఏపీ ఆరోగ్య విద్యలో కొత్త శకం..

- మొదటి పేజి తరువాయి

తన ఆస్ట్రేలియా పర్యటనలో కీలక అడుగులు వేశారు. మెల్‌బోర్న్‌లో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన యూనివర్సిటీ ఆఫ్ టాస్మానియా ( ప్రతినిధులతో ఆయన సమావేశమై, రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలపై చర్చించారు. ఏపీలో నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ పర్యటన సాగుతోంది. టాస్మానియా యూనివర్సిటీని సందర్శించిన మంత్రి లోకేశ్ కు, యూనివర్సిటీ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ (అకడమిక్) ప్రొఫెసర్ నటాలీ బ్రౌన్, ఫార్మసీ విభాగ అధిపతి ప్రొఫెసర్ గ్లెన్ జాకబ్సన్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మసీ, పారామెడికల్ కోర్సుల పాఠ్య ప్రణాళికలను ప్రపంచస్థాయికి అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా ఆస్ట్రేలియాలో అమలు చేస్తున్న కఠినమైన అక్రిడిటేషన్ వ్యవస్థల తరహాలో ఏపీలో కూడా కరికులం రూపకల్పన చేయాలని విజ్ఞప్తి చేశారు. శిక్షణలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), టెలిమెడిసిన్ వంటి ఆధునిక డిజిటల్ హెల్త్ టూల్స్‌ను అనుసంధానించాలని సూచించారు. ఏపీలోని వైద్య కళాశాలలు, స్కిల్ యూనివర్సిటీకి టాస్మానియా వర్సిటీకి ఉన్న ఫార్మా, హెల్త్‌కేర్ నెట్‌వర్క్‌ను పరిచయం చేసి, పరిశ్రమలతో భాగస్వామ్యాలు కుదిరేలా చూడాలని కోరారు.

అంతేకాకుండా, ఏపీలోని గిరిజన ప్రాంతాలు, టాస్మానియాలోని మారుమూల కమ్యూనిటీలను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ఆరోగ్య సంరక్షణ, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా వంటి అంశాలపై ఉమ్మడి పరిశోధనలు చేపట్టాలని లోకేశ్ ప్రతిపాదించారు. ఏపీలోని నర్సింగ్, ఫార్మసీ విద్యార్థులు, అధ్యాపకుల కోసం స్టూడెంట్, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఆస్ట్రేలియాలోని ఉద్యోగ అర్హతలకు అనుగుణంగా ఏపీ విద్యార్థులకు ప్రత్యేక స్కిల్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు అందించాలని, తద్వారా వారి ప్లేస్‌మెంట్ అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు. ఈ ప్రతిపాదనలపై ప్రొఫెసర్ నటాలీ బ్రౌన్ సానుకూలంగా స్పందించారు. ప్రపంచంలోని టాప్ 2 శాతం యూనివర్సిటీలలో తమది ఒకటని, ఇప్పటికే తమ వర్సిటీలో 1,500 మందికి పైగా భారతీయ విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. ఐఐటీలతో కలిసి రెన్యువబుల్ ఎనర్జీ వంటి ప్రాజెక్టులపై పనిచేస్తున్నామని, కేరళ వంటి రాష్ట్రాలతో నర్సింగ్ విద్యకు సంబంధించి ఒప్పందాలు ఉన్నాయని గుర్తుచేశారు. లోకేశ్ ప్రతిపాదనలను పరిశీలించి, ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.

**విశాఖలో గ్లోబల్ సెంటర్‌కు బుపాకు ఆహ్వానం**

పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్, బ్రిటీష్ బహుళజాతి ఆరోగ్య సంరక్షణ, బీమా సంస్థ అయిన బుపా ఆసియా పసిఫిక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీఓఓ) బిజల్ సెజ్ పాల్‌తో కూడా సమావేశమయ్యారు. ఐటీ, డేటా సెంటర్ రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో బుపా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని లోకేశ్ కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ ఆరోగ్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని ఆహ్వానించారు. దీనిపై స్పందించిన బిజల్ సెజ్ పాల్, తమ సంస్థ 190 దేశాల్లో 38 మిలియన్ల వినియోగదారులతో పనిచేస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను తమ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# బీహార్ సీఎం అభ్యర్థిగా తేజస్వి యాదవ్

బీహార్ రాజకీయాల్లో గత కొన్ని వారాలుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రతిపక్ష 'మహాఘటబంధన్' (మహాకూటమి) తన ముఖ్యమంత్రి అభ్యర్థిని అధికారికంగా ప్రకటించింది. ఆర్జేడీ యువనేత తేజస్వి యాదవ్ నాయకత్వంలోనే కూటమి ఎన్నికల బరిలోకి దిగనుందని స్పష్టం చేసింది. పాట్నాలోని మౌర్య హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి భాగస్వామ్య పక్షాల నేతల సమక్షంలో ఈ కీలక ప్రకటన వెలువడింది. రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి, బీహార్ కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌ఛార్జ్ అశోక్ గెహ్లాట్.. తేజస్వి యాదవ్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తూ నిర్ణయాన్ని వెల్లడించారు. ఇదే సమయంలో డిప్యూటీ సీఎం అభ్యర్థిగా ముఖేశ్ సహానీ పేరును కూడా ఆయన ఖరారు చేశారు. "తేజస్వి యాదవ్ ఒక యువ నాయకుడు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి. ఆయనకు సుదీర్ఘ రాజకీయ భవిష్యత్తు ఉంది. అందుకే, ఆయన నాయకత్వంలోనే ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని మేమంతా నిర్ణయించాం" అని అశోక్ గెహ్లాట్ ఈ సందర్భంగా తెలిపారు. సీట్ల పంపకాలు, సీఎం అభ్యర్థిత్వంపై ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే. 2020 ఎన్నికల్లో కేవలం 19 సీట్లు గెలిచినప్పటికీ, ఈసారి కూడా తమకు 70 సీట్లు కేటాయించాలని కాంగ్రెస్ పట్టుబట్టింది. అయితే, కాంగ్రెస్ గత ప్రదర్శన దృష్ట్యా అన్ని సీట్లు ఇచ్చేందుకు ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సుముఖత చూపలేదు. దీంతో కూటమిలో ప్రతిష్టంభన ఏర్పడింది. పరిస్థితి చేయిదాటిపోతుండటంతో కాంగ్రెస్ అధిష్ఠానం రంగంలోకి దిగింది. సమస్య పరిష్కార బాధ్యతను అశోక్ గెహ్లాట్‌కు అప్పగించింది. బుధవారం పాట్నాకు చేరుకున్న ఆయన.. లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవి, తేజస్వి యాదవ్‌లతో సమావేశమై చర్చలు జరిపారు. ఈ చర్చల ఫలితంగానే కూటమిలోని అన్ని సమస్యలు పరిష్కారమయ్యాయని, అందరం కలిసికట్టుగా ఎన్నికల్లో పోరాడతామని గెహ్లాట్ ప్రకటించారు. తాజా ఒప్పందం ప్రకారం, ఆర్జేడీ 143 స్థానాల్లో పోటీ చేయనుంది. ఈ నిర్ణయంతో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీయేను ఎదుర్కొనేందుకు మహాకూటమి ఐక్యంగా సిద్ధమైనట్టయింది. ఈ పరిణామం కూటమి ప్రచారానికి కొత్త ఊపునిస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# హైదరాబాద్‌ను ముంచెత్తిన వాన... స్తంభించిన జనజీవనం

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను గురువారం సాయంత్రం భారీ వర్షం ముంచెత్తింది. ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వాన కారణంగా నగర జీవనం ఒక్కసారిగా స్తంభించిపోయింది. పలు ప్రధాన రహదారులన్నీ జలమయమై, కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ నిలిచిపోవడంతో కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరంలోని అల్వాల్, శామీర్‌పేట్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, అమీర్‌పేట్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, సనత్‌నగర్, ఎర్రగడ్డ సహా అనేక ప్రాంతాల్లో ఏకధాటిగా వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. రోడ్లపై వర్షపు నీరు భారీగా చేరడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయి, నగరంలో తీవ్రమైన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ వాతావరణ శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. మరో గంట వ్యవధిలో ఉప్పల్, తార్నాక, సికింద్రాబాద్, హిమాయత్‌నగర్, ఖైరతాబాద్, బేగంపేట్, మాదాపూర్, మియాపూర్, హైటెక్ సిటీ, శేర్లింగంపల్లి వంటి ప్రాంతాల్లో కూడా

భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వాతావరణ శాఖ హెచ్చరికలతో హైదరాబాద్ నగర పోలీసులు కూడా స్పందించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ప్రయాణాల్లో ఉన్నవారు సురక్షిత ప్రాంతాల్లో వేచి ఉండాలని, ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. తెలంగాణ వ్యాప్తంగా నెలకొన్న వాతావరణ పరిస్థితుల కారణంగా ఈ వర్షాలు కురుస్తున్నాయని, ప్రజలు వాతావరణ శాఖ అప్‌డేట్‌లను గమనిస్తూ ఉండాలని అధికారులు తెలిపారు.

# బాలకృష్ణపై జగన్ సంచలన ఆరోపణలు.. అసెంబ్లీకి తాగి వచ్చారంటూ ఫైర్!

- మొదటి పేజి తరువాయి

విరుచుకుపడ్డారు. "అసెంబ్లీలో మాట్లాడాల్సింది ఏంటి? ఆయన మాట్లాడింది ఏంటి? అదంతా పనికిమాలిన సంభాషణ. బాలకృష్ణ అసెంబ్లీలో తాగి మాట్లాడారు. తాగి వచ్చిన వ్యక్తిని సభలోకి ఎలా అనుమతిస్తారు? అలా మాట్లాడేందుకు అనుమతించిన స్పీకర్‌కు బుద్ధి లేదు" అని జగన్ తీవ్రంగా విమర్శించారు. అంతటితో ఆగకుండా, "బాలకృష్ణ మానసిక స్థితి ఏంటో ఆ మాటలతోనే అర్థమవుతోంది. తన సైకలాజికల్ ఆరోగ్యం ఎలా ఉందో ఆయనే ప్రశ్నించుకోవాలి" అని వ్యాఖ్యానించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో... గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సినీ ప్రముఖులను అవమానించారంటూ బీజేపీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ శాసనసభలో చర్చను ప్రారంభించారు. దానిని కొనసాగిస్తూ హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ... జగన్, మెగాస్టార్ చిరంజీవిని ఉద్దేశించి కొన్ని వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా పెద్ద చర్చకు

దారితీసింది. అయితే, బాలకృష్ణ తన ప్రస్తావన తీసుకురావడంపై నటుడు చిరంజీవి అప్పట్లోనే ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వంలో తమకు ఎలాంటి అవమానం జరగలేదని, అప్పటి ముఖ్యమంత్రి జగన్ తనను ఎంతో గౌరవంగా ఆహ్వానించి మాట్లాడారని ఆయన స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

# వర్ష ప్రభావిత జిల్లాలకు నిధుల విడుదల...

రాష్ట్రంలో పలు జిల్లాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రిచంద్రబాబు విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ పాలనను పరుగులు పెట్టించారు. దుబాయ్ నుంచే ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, తక్షణ సహాయక చర్యలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం దుబాయ్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, సంబంధిత మంత్రులు, జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. వర్షాల తీవ్రత ఎక్కువగా ఉన్న నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు తక్షణ సహాయక చర్యల కోసం రూ. 2 కోట్ల చొప్పున అత్యవసర నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. మిగిలిన వర్ష ప్రభావిత జిల్లాలకు కూడా రూ. 1 కోటి చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

సహాయక చర్యలను మరింత వేగవంతం చేసేందుకు, కడప, నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాలకు రాష్ట్ర విపత్తు స్పందన దళాలను (ఎస్డీఆర్ఎఫ్) వెంటనే తరలించాలని ముఖ్యమంత్రి సూచించారు. నెల్లూరు

జిల్లాలో పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, జాతీయ విపత్తు స్పందన దళాలను (ఎన్డీఆర్ఎఫ్) కూడా రంగంలోకి దించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్లకు సూచించారు.

## పలు దేశాల్లో ప్రభుత్వాలను కూల్చేస్తున్న జెన్ జీ...

### ఇండియాలో ఎందుకు మౌనంగా ఉంది?

ఆసియా, ఆఫ్రికాలోని పలు దేశాల్లో 'జెన్ జీ' (1997-2012 మధ్య పుట్టిన తరం) యువత ప్రభుత్వాలనే కూల్చేస్తుంటే, ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా ఉన్న భారత్‌లో మాత్రం అలాంటి వాతావరణం కనిపించడం లేదు. దేశంలో దాదాపు 37 కోట్ల మంది జెన్ జీ యువత ఉన్నప్పటికీ, అవినీతి, నిరుద్యోగం, అసమానతలపై తీవ్ర అసంతృప్తితో ఉన్నా.. వారు భారీ ఉద్యమాలకు ఎందుకు దూరంగా ఉంటున్నారనే విషయంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఇటీవల నేపాల్‌లో యువత కేవలం 48 గంటల్లో ప్రభుత్వాన్ని గద్దెదించింది. బంగ్లాదేశ్, ఇండోనేషియా వంటి దేశాల్లోనూ యువతరం ఆందోళనలతో ప్రభుత్వాలు దిగివచ్చిన సంఘటనలు ఉన్నాయి. సోషల్ మీడియా, ఎన్‌క్రిప్టెడ్ యాప్‌ల ద్వారా వేగంగా ఏకమై, అవినీతిపై పోరాడుతూ వారు సంచలనాలు సృష్టిస్తున్నారు. ఈ పరిణామాలను గమనిస్తున్న భారత ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. ముఖ్యంగా నేపాల్ పరిణామాల నేపథ్యంలో, ఢిల్లీలో యువత ఆందోళనలు చేపట్టే అవకాశం ఉందన్న అంచనాలతో పోలీసులు అత్యవసర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. భారత్‌లో యువత రోడ్ల మీదకు వచ్చి పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టకపోవడానికి అనేక కారణాలు కనిపిస్తున్నాయి. నిపుణుల విశ్లేషణ ప్రకారం, ప్రధాన కారణం వారి మధ్య ఐక్యత లేకపోవడమే. "భారత్‌లో యువత కులం, మతం, ప్రాంతం, భాష వంటి గుర్తింపులతో బలంగా ముడిపడి ఉంది. దీంతో వారి సమస్యలు, ఆకాంక్షలు కూడా వేర్వేరుగా ఉంటున్నాయి" అని సెంటర్ ఫర్ యూత్ పాలసీకి చెందిన సుధాంశు కౌశిక్ వివరించారు. ఉదాహరణకు, తమిళనాడులో జల్లికట్టు కోసం, గుజరాత్‌లో రిజర్వేషన్ల కోసం జరిగిన నిరసనలు స్థానిక సమస్యలకే పరిమితమయ్యాయి తప్ప దేశవ్యాప్త ఉద్యమాలుగా మారలేదు. మరోవైపు, నిరసనల్లో పాల్గొంటే 'దేశ వ్యతిరేకులు' అనే ముద్ర వేస్తారనే భయం కూడా యువతను వెనక్కి లాగుతోంది. "ఈ రోజుల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే దేశద్రోహిగా చిత్రీకరిస్తున్నారు. ఈ భయంతో చాలామంది మౌనంగా ఉంటున్నారు" అని ఓ పొలిటికల్ సైన్స్ గ్రాడ్యుయేట్ అభిప్రాయపడ్డారు. దీనికి తోడు, ఒకప్పుడు రాజకీయ చర్చలకు కేంద్రంగా ఉన్న యూనివర్సిటీల్లో కూడా ఇప్పుడు నిరసనలపై ఆంక్షలు పెరిగాయి.

ఆర్థిక ఒత్తిళ్లు కూడా యువత దృక్పథాన్ని మారుస్తున్నాయి. ఉద్యమాలు చేయడం కంటే మంచి ఉద్యోగం సంపాదించి స్థిరపడటం లేదా విదేశాలకు వలస వెళ్లడంపైనే ఎక్కువ మంది దృష్టి పెడుతున్నారని నిపుణులు చెబుతున్నారు. రాజకీయ వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లడం కూడా మరో కారణం. 2024 ఎన్నికల్లో 18 ఏళ్ల వయసున్న వారిలో కేవలం 38% మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకోవడం దీనికి నిదర్శనం. యువతలో 29% మంది రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటున్నట్లు ఓ సర్వేలో తేలింది. ఈ కారణాలన్నీ కలిసి, అపారమైన శక్తి ఉన్నప్పటికీ భారత జెన్ జీ ఒకేతాటిపైకి వచ్చి భారీ ఉద్యమాలు చేసే అవకాశాలు ప్రస్తుతానికి తక్కువగా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## పాకిస్థాన్‌లో హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై రగడ... ఎందుకీ వ్యతిరేకత?

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) మహమ్మారిని దేశం నుంచి తరిమికొట్టేందుకు పాకిస్థాన్ ప్రభుత్వం చేపట్టిన చరిత్రాత్మక వ్యాక్సినేషన్ కార్యక్రమానికి తప్పుడు ప్రచారాలు పెద్ద అడ్డంకిగా మారాయి. వ్యాక్సిన్‌పై ప్రజల్లో నెలకొన్న అనుమానాలు, అపోహలను తొలగించేందుకు ఆ దేశ ఆరోగ్య శాఖ మంత్రి సయ్యద్ ముస్తఫా కమల్ అసాధారణ చర్య తీసుకున్నారు. స్వయంగా తన కుమార్తెను మీడియా ముందుకు తీసుకొచ్చి, బహిరంగంగా హెచ్‌పీవీ టీకా వేయించి ప్రజల్లో నమ్మకాన్ని కలిగించే ప్రయత్నం చేశారు. పాకిస్థాన్‌లో గర్భాశయ క్యాన్సర్ కారణంగా ప్రతిరోజూ 8 మంది మహిళలు మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గణాంకాలు చెబుతున్నాయి. ఈ వ్యాధికి ప్రధాన కారణమైన హ్యూమన్ పాపిలోమావైరస్ (హెచ్‌పీవీ)ని నిరోధించేందుకు, పాక్ ప్రభుత్వం సెప్టెంబర్ 15న దేశవ్యాప్తంగా మెగా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. మొదటి దశలో 9 నుంచి 14 ఏళ్లలోపు 1.3 కోట్ల మంది బాలికలకు టీకా వేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

అయితే, కార్యక్రమం మొదలైన కొద్ది రోజులకే సోషల్ మీడియాలో నకిలీ వీడియోలు, వదంతులు వెల్లువెత్తాయి. ఈ వ్యాక్సిన్ వంధ్యత్వానికి కారణమవుతుందని, ఇది విదేశీ కుట్రలో భాగమని దుష్ప్రచారం ఊపందుకుంది. దీంతో చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలకు టీకా వేయించేందుకు నిరాకరించారు. కొన్ని పాఠశాలలు కూడా ఆరోగ్య కార్యకర్తలను లోపలికి అనుమతించలేదు. ఈ ప్రతికూల పరిస్థితుల మధ్య, ఆరోగ్య మంత్రి ముస్తఫా కమల్ కరాచీలో తన కుమార్తెకు టీకా వేయించారు. "ఈ వ్యాక్సిన్ సురక్షితమైనది, సమర్థవంతమైనది. మా ఆడపిల్లలను రక్షించుకోవడం చాలా ముఖ్యం. ఇలాంటి తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మవద్దు" అని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంత్రి తీసుకున్న ఈ చర్య సత్ఫలితాలనిచ్చింది. ప్రజల్లో నెమ్మదిగా నమ్మకం పెరగడంతో, టీకా తీసుకునే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. దీంతో మొదట సెప్టెంబర్ 27తో ముగియాల్సిన కార్యక్రమాన్ని అక్టోబర్ 1 వరకు పొడిగించారు. సింధ్ ప్రావిన్స్ ఆరోగ్య మంత్రి డాక్టర్ అజ్రా ఫజల్ మాట్లాడుతూ, "అపోహలు తొలగిపోయాక, ప్రజలు స్వచ్ఛందంగా టీకా కేంద్రాలకు రావడం మొదలుపెట్టారు" అని తెలిపారు. ఇప్పటివరకు లక్ష్యంగా నిర్దేశించుకున్న 1.3 కోట్ల మందిలో 92 లక్షల మంది (78 శాతం) బాలికలకు వ్యాక్సినేషన్ పూర్తయింది. రాబోయే దశల్లో మిగతా ప్రావిన్సులలో కూడా ఈ కార్యక్రమాన్ని విస్తరించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

# దేవాలయాల అభివృద్ధికి కృషి - మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**కాకినాడ రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 23:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని గురువారం రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధి,సనాతన సంప్రదాయాల పరిరక్షణ, భక్తుల సౌకర్యాల పెంపు వంటి అంశాలపై ఇద్దరు నేతలు సుదీర్ఘంగా చర్చించారు.సతీష్ బాబు ప్రాంతీయ దేవాలయాల అభివృద్ధికి అవసరమైన నిధుల కేటాయింపు, యాత్రికులకు మౌలిక సదుపాయాల ఏర్పాటు వంటి విషయాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, ప్రతిపాదనలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రాష్ట్రంలో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని ప్రోత్సహిస్తూ, సాంస్కృతిక వారసత్వాన్ని నిలబెట్టే దిశగా ప్రభుత్వం కృషి కొనసాగిస్తుందని ఇద్దరు నేతలు తెలిపారు.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు



# భారీ వర్షాల హెచ్చరికతో కాకినాడ జిల్లాలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు

- కలెక్టర్ షణ్మోహన్
- అల్పపీడన ప్రభావంతో 25వ తేదీ వరకు తుఫాను గాలులతో వర్షాలు కురిసే అవకాశం

**కాకినాడ, పెన్ పవర్, అక్టోబర్ 23:** కాకినాడ జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి గురువారం ప్రకటించారు.నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి రేపటినాటికి ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు ఆనుకుని వాయుగుండం గా మారే అవకాశం ఉందని తెలిపారు. ఆ తర్వాత ఇది మరింత బలపడే అవకాశం ఉన్నదని, దీని ప్రభావంతో ఈ నెల 25వ తేదీ వరకు కోస్తా ఆంధ్ర, యానాం, రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు, ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం వెంబడి గంటకు 35 నుండి 55 కి.మీ వేగంతో గాలివానలు వీస్తాయని పేర్కొన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు వర్షపాతం పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించారు.జిల్లా, డివిజనల్ మరియు మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌లను ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. కాకినాడ కలెక్టరేట్‌లో పనిచేయ డానికి ప్రత్యేక సిబ్బందిని నియమించారు. వారు షిఫ్ట్‌ల వారీగా విధులు నిర్వర్తిస్తూ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తారు. ప్రజలు తమ ఫిర్యాదులను ల్యాండ్‌లైన్ నంబర్ 0884-2356801 లేదా ఇమెయిల్ egosupdtd@nic.in ద్వారా తెలియజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా, డివిజన్ మరియు మండల స్థాయిలోని అధికారులు కూడా స్థానికంగా ఏర్పాటైన కంట్రోల్ రూమ్‌లలో ఫిర్యాదులను స్వీకరించనున్నారని వివరించారు.జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి, అవసరమైతే సమీప అధికారులను సంప్రదించా లని కలెక్టర్ షణ్మోహన్ సగిలి సూచించారు.



# ఆగని ఇసుక అక్రమ దందా...!





- ఆధార్ కార్డుతో అక్రమ వ్యాపారమా...?
- ఆంధ్రా టూ తెలంగాణాకు ఇసుక తరలింపు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజానీకం

**ఎటపాక,పెన్ పవర్,అక్టోబర్ 23:** మండలంలో అక్రమ ఇసుక దందాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఇసుక మాఫియా వ్యాపారం ఆంధ్ర , తెలంగాణ సరిహద్దుల్లో మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. ఒకవైపు ఆంధ్ర ఆధార్ కార్డుతో గుండాల ఇసుక స్టాక్ పాయింట్ నుండి గృహ నిర్మాణ నిమిత్తం లబ్ధిదారు పేరుతో కొనుగోలు చేసిన ఇసుకను తెలంగాణ భద్రాచలానికి అక్రమంగా టిప్పర్లు , ట్రాక్టర్ల ద్వారా తరలిస్తూ ఉంటే , మరోపక్క ఎటపాక మండలం చింతలగూడెం , కన్నాయిగూడెం శివారు ప్రాంతాల్లో అనధికారికంగా డంప్ చేసిన ఇసుకను టిప్పర్లతో రాత్రిపూట యదేచ్ఛగా తెలంగాణలోని సుదూర ప్రాంతాలకు తరలిస్తున్నట్టు వస్తున్న వార్తలు మండలంలో బహిరంగంగానే వినవస్తున్నాయి. పేదల ఇంటి నిర్మాణాల పేరుతో ఇసుకను పక్కదారి మళ్లిస్తూ కొందరు జేబులు నింపుకుంటున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు నామమాత్రపు దాడులు చేస్తూ ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని పలువురు రాజకీయ నాయకులు విమర్శిస్తున్నారు. దీనిపై చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి సైతం వినతి పత్రాలు అందజేసినట్లు చెబుతున్నారు. ఇసుక స్టాక్ పాయింట్ నుండి కొనుగోలు చేసిన ఇసుకను ఆంధ్ర ప్రాంతంలోని లబ్ధిదారునకు మాత్రమే తరలించాలనేది ప్రభుత్వ నిబంధన. అయితే ఇసుక అక్రమ రవాణాదారులు ఆధార్ కార్డును స్టాక్ పాయింట్ వద్ద నామమాత్రంగా వాడుతూ ఇసుకను మాత్రం లబ్ధిదారు గృహం వద్దకు చేర్చకుండా వేరొక ప్రాంతానికి తీసుకెళ్లి డంపు చేసి తదనంతరం తెలంగాణ ప్రాంతానికి అక్రమంగా తరలించి అధిక రేట్లకు అమ్ముకుంటున్నారు. దాంతో స్టాక్ పాయింట్ వద్ద జరుగుతున్న తతంగంపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దాంతో పూర్తిస్థాయిలో ఇసుక స్టాక్ పాయింట్ వద్ద , ఆంధ్ర , తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తే తెలంగాణకు తరలిపోతున్న అక్రమ ఇసుక దందాకు అడ్డుకట్ట పడినట్టే అని కొందరు చర్చించుకోవడం గమనార్హం. అయితే ఇసుక స్టాక్ పాయింట్ వద్ద గుత్తేదారును వివరణ కోరగా తమ వద్ద ఆధార్ కార్డుతో ఇసుకను కొనుగోలు చేస్తున్నారని , తదుపరి ఇసుక ఎక్కడకు తరలిస్తున్నారనేది తమకు తెలియదని , సంబంధం లేదని చెప్పడం జరిగింది. మరి సంబంధిత అధికారులు ఈ అక్రమ వ్యాపారంపై ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే..!

# గొల్లపాలెం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్



- రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు
- త్వరలో గొల్లపాలెంకు కొత్త పోలీస్ స్టేషన్ - జిల్లా ఎస్పీ



**కాజులూరు, పెన్ పవర్, అక్టోబర్ 23:**
జిల్లా పోలీసు అధికారి (ఎస్పీ) జి. బిందుమాధవ్ గురువారం గొల్లపాలెం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. యాన్యువల్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా జరిగిన ఈ సందర్శనలో స్టేషన్ రికార్డులను పరిశీలించడంతో పాటు సిబ్బంది విధుల నిర్వహణ, ఫైల్స్ నిర్వహణ, జిఎంఎస్ సిస్టమ్ అప్‌డేట్లను వెరిఫై చేశారు. స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ, ఎవరికైనా సర్వీస్ సంబంధిత సమస్యలు ఉన్నాయా తెలుసుకుని వాటి పరిష్కారంపై చర్చించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ, "స్టేషన్ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. క్రైమ్ రేటు తగ్గించేందుకు సమగ్ర చర్యలు అవసరం" అని సూచించారు. స్టేషన్ ఎస్‌హెచ్‌వోకి పలు సూచనలు అందజేసి, ఫిర్యాదుల పరిష్కారం వేగంగా జరగేలా చూడాలని ఆదేశించారు.

## రోడ్డు ప్రమాదాలపై ఎస్పీ ఆందోళన

గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని తమ దృష్టికి వచ్చిందని ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారులపై వ్యాపారులు రోడ్డు ఆక్రమణలు చేయడం, వాహనాలు ఎక్కడికక్కడ పార్క్ చేయడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తుచేశారు. ఈ సమస్యపై పోలీసులు, పంచాయతీ మరియు ఆర్అండ్‌బీ శాఖలు కలసి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## జర్నలిస్టుల సూచనలపై స్పందన

కాజులూరు మండల సీనియర్ జర్నలిస్టులు గొల్లపాలెంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై పలు అంశాలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. దానికి ఎస్పీ సానుకూలంగా స్పందించి, మార్కెట్ సెంటర్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎస్ఐ మోహన్‌కుమార్‌కి సూచించారు.

## ఎస్ఐ మోహన్‌కుమార్ హామీ

స్టేషన్ ఎస్ఐ ఎం. మోహన్‌కుమార్ మాట్లాడుతూ, "గొల్లపాలెంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుంది. ప్రైవేట్ ట్రావెల్స్‌తో చర్చించి రెండు చోట్ల బస్ రిక్వెస్ట్ స్టాప్‌లు ఏర్పాటు చేస్తాం" అని తెలిపారు. అలాగే రోడ్లపై పశువులు తిరుగుతూ ప్రమాదాలు జరగకుండా పంచాయతీ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కొత్త పోలీస్ స్టేషన్ ప్రతిపాదన

గొల్లపాలెంకు త్వరలో కొత్త పోలీస్ స్టేషన్ నిర్మాణం జరగనున్నట్లు ఎస్పీ జి. బిందుమాధవ్ తెలిపారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే పంపించామని వెల్లడించారు. అనంతరం ఎస్పీ, గొల్లపాలెం పెట్రోల్ బంక్ సమీపంలోని ఖాళీ స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి.ఎస్. చైతన్య కృష్ణ, కాకినాడ పోలీస్ సిబ్బంది, గొల్లపాలెం స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. తొలుత ఎస్ఐ మోహన్‌కుమార్ పుష్పగుచ్ఛం అందించి ఎస్పీకి ఘన స్వాగతం పలికారు.



# నిండా ముంచిన అల్ప పీడనం

## దుఃఖ సంద్రం లో రైతాంగం



**కపిలేశ్వరపురం పెన్ పవర్ అక్టోబర్ 23**
ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి అంది వచ్చే సమయంలో బంగాళాఖాతం లో ఏర్పడ్డ అల్ప పీడనం కారణంగా ఏర్పడ్డ భారీ వర్షాలు,ఈదురు గాలులకు మండలం లోని వందల ఎకరాల్లో పంట నీట మునిగి రైతు కంట కన్నీరు మిగిల్చింది.ఎకరాకు 25 వేలు పంట పెట్టుబడులు పెట్టినట్లు పంట నిమిత్తం చేసిన అప్పులు వడ్డీలు కట్టలేని పరిస్థితి దాపురించిందనీ వాపోయారు.ప్రభుత్వం ఆదుకోకపోతే తమ పరిస్థితి దయనీయం గా మారుతుందన్నారు. పెట్టుబడులు,అధికారికం గా 65%శీ% ఎకరాలు నీట వరి పంట నానుతున్నట్లు ,ఎకరాకు ఉప్పునీటి ద్రావకం గా పిచికారి చేయాలని మండల వ్యవసాయ అధికారి బలుసు రవి రైతులకు సూచించారు.మండలం లో గ్రామాల్లో గడిచిన మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు వల్ల గ్రామాల్లో జన జీవనం స్తంభించింది.లోతట్టు ప్రాంతాల్లో జలమయం కావడంతోనూ ,మురుగు నీరు బయటికి వెళ్ళే మార్గం లేక పోవడం తో కాలనీ వాసులు రెండు రోజులుగా బురదలోనే తిరుగవలసి వస్తోంది. సీజనల్ వ్యాధులు ప్రబలే సమయం కావడం తో ప్రజలు బెంబేలెత్తుతున్నారు.

# విద్యా ప్రమాణాలు పెంపుకు ఉపాధ్యాయులు కృషి చెయ్యాలి







**అల్లూరి జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీరావు**

**గంగవరం, పెన్ పవర్ ,అక్టోబర్ 23 :**పాఠశాల స్థాయిలోనే విద్యా ప్రమాణాల పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అల్లూరు జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు ఆదేశించారు. గురువారం స్థానిక కె గంగవరం మోడల్ ప్రైమరీ పాఠశాలను అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీరావు ఆకస్మికంగా సందర్శించారు.

పాఠశాల అసెంబ్లీ లో పాల్గొన్నారు.

అసెంబ్లీ అనంతరం ఉపాధ్యాయుల ఆన్లైన్ హాజరును, భౌతిక హాజరు తనిఖీ చేశారు. 3/4 హాజరు గుర్తించారు.

అనంతరం టి ఏ ఆర్ ఎల్ అమలు చేస్తున్నారా.! లేదా అని ఉపాధ్యాయులను ప్రశ్నించారు.

టి ఏ ఆర్ ఎల్ కు సంబందించి విద్యార్థులను గ్రూప్ లు విభజించారా లేదా అలాగే ప్రారంభ స్థాయి విద్యార్థులు ఎందరు? వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ ఏ 2 పరీక్షలకు సంబందించిన మూల్యా%శీ%కన పుస్తకాలను తనిఖీ చేశారు.

తదనంతరం 1వ, 2వ, 3 మరియూ 4 వ తరగతుల విద్యార్థుల యొక్క వర్క్ బుక్ లను తనిఖీ చేసి అక్టోబర్ నెలలో లో పెండింగ్ లో ఉన్నవర్క్ బుక్ ఖాళీలు మరియూ కరెక్షన్స్ పై అసంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రతి తరగతిని క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థుల సామర్థ్యలను తనిఖీ చేసి విద్యార్థులకు మరింత సమర్ధవంతంగా, నాణ్యమైన, మెరుగైన బోధన చెయ్యాలని, మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడ్ని ప్రభుత్వం నియమించిందని నాణ్యమైన బోధన చేయలేకపోతే ప్రభుత్వ బడులపై సమాజానికి నమ్మకం పోతుందని అన్నారు.

ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

సెలవులో ఉన్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడ్ని ఫోన్ ద్వారా పాఠశాల నిర్వహణ మరింత మెరుగ్గ ఉండాలి అని, ప్రతి తరగతిని ఉపాధ్యాయుల్ని పర్యవేక్షించాలని సూచించారు.పాఠశాల సందర్శిన సమయంలో ఇంచార్జి ఉపాధ్యాయుడు కె కృష్ణ, సహోపాధ్యాయులు కె బాపనమ్మ, కె. లావణ్య, సిఎంఆర్పి భాస్కర్ ఎం ఐ ఎస్ సురేష్ ఉన్నారు.

## 27న నెల్లిపూడిలో అయ్యప్ప స్వామి పడిపూజ

**గంగవరం, పెన్ పవర్,అక్టోబర్ 23:**ఈనెల 27వ తేదీ కార్తీక సోమవారం నెల్లిపూడి లో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని కొండబాబు గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పడిపూజ నిర్వాహకులు ముచ్చికర్ల శివ స్వామి, బాబి , అశోక్ స్వాములు తెలిపారు. ఈ పడిపూజ కార్యక్రమానికి కొత్తపల్లి ,కామరాజుపేట ,గంగవరం ,మొల్లేరు పరిసర ప్రాంతాల అయ్యప్ప మాలదారులు అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని స్వామివారి తీర్థ ప్రసాదం స్వీకరించవలసిందిగా స్వాములు కోరారు.




## మండలరైతులకు మినుములు పెసలుపంపిణీ



- వ్యవసాయశాఖ అధికారి వి.ఎల్.కె.వర్మ
- ప్రజాప్రతినిధులు వ్యవసాయ రైతులు

**వి.ఆర్.పురం పెన్.పవర్.అక్టోబర్.23:** మండలంలోని రేఖపల్లి వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద బుధవారం ఎంపీపీకారంలక్ష్మి,వ్యవసాయశాఖ అధికారి వి.ఎల్.కె.వర్మ సర్పంచులు వెట్టిలక్ష్మి కారం బుచ్చమ్మ,ద్వారా మినుములుపెసలు వ్యవసాయ రైతులకు పంపిణీ చేయడంజరిగింది. ఈసందర్భంగా వ్యవసాయశాఖఅధికారి వి.ఎల్.కె.వర్మ,ఎంపీపీ కారంలక్ష్మి మాట్లాడుతూ అన్నవరం,ఉమ్మడివరం తదితర గ్రామాల్లో ఉన్న వ్యవసాయ రైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ రైతులు ప్రజాప్రతినిధులు వ్యవసాయశాఖ కార్యాలయం సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

## నేడు గంగవరంలో కోటి సతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరణ

**గంగవరం, పెన్ పవర్,అక్టోబర్ 23 :** పేదలకు మెరుగైన వైద్యం అందించాలని, పేద మధ్య తరగతి వర్గాల విద్యార్థులను డాక్టర్లుగా తయారు చేయాలనే సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి తెచ్చిన 17 మెడికల్ కళాశాలను ప్రైవేటు పరం చేయడాన్ని, పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ వైయస్ఆర్ సీపీ అధినేత జగన్ ఆదేశాల మేరకు నేడు ( ఈ నెల 24న ) శుక్రవారం ఉదయం పది గంటలకు మండల కేంద్రమైన గంగవరంలో ప్రజల వద్ద నుంచి కోటి సంతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ అధ్యక్షులు,గంగవరం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సిహెచ్. దుర్గారఘునాథ్ తెలిపారు.కోటి సంతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనంత బాబు, మాజీ ఎమ్మెల్యే , రంపచోడవరం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి హాజరుకానున్నారని ఆయన తెలిపారు. కావున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు. నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొను విజయవంతం చేయవలసిందిగా రఘునాథ్ కోరారు.

## భారీ వర్షాలకు నేల మట్టమైన భారీ వృక్షం....



**అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబర్23:** అంబాజీపేట మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న ఓ భారీ వృక్షం బుధవారం అర్ధ రాత్రి నేలమట్టమయింది. కురుస్తున్న వర్షాలకు ఈ భారీ వర్షం పడిపోయింది. దీంతో అమలాపురం అంబాజీపేట ప్రధాన రహదారిలో ట్రాఫిక్ నిలిచిపోయింది. విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది. సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి, ఎస్సై కె. చిరంజీవులు వెంటనే స్పందించి భారీ వృక్షాన్ని తొలగించే ఏర్పాట్లు చేశారు. సమస్యను సత్వరమే స్పందించి ట్రాఫిక్ పరిష్కారం కావడంతో వాహనదారులు, ప్రయాణికులు అడ్డంకి తొలగింది.

## మండలరైతులకు మినుములు పెసలుపంపిణీ

- వ్యవసాయశాఖ అధికారి వి.ఎల్.కె.వర్మ
- ప్రజాప్రతినిధులు వ్యవసాయ రైతులు

**వి.ఆర్.పురం పెన్.పవర్.అక్టోబర్.23** మండలంలోని రేఖపల్లి వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద బుధవారం ఎంపీపీకారంలక్ష్మి,వ్యవసాయశాఖ అధికారి వి.ఎల్.కె.వర్మ సర్పంచులు వెట్టిలక్ష్మి కారం బుచ్చమ్మ,ద్వారా మినుములుపెసలు వ్యవసాయ రైతులకు పంపిణీ చేయడంజరిగింది. ఈసందర్భంగా వ్యవసాయశాఖఅధికారి వి.ఎల్.కె.వర్మ,ఎంపీపీ కారంలక్ష్మి మాట్లాడుతూ అన్నవరం,ఉమ్మడివరం తదితర గ్రామాల్లో ఉన్న వ్యవసాయ రైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ రైతులు ప్రజాప్రతినిధులు వ్యవసాయశాఖ కార్యాలయం సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.



## నిత్యసర సరుకులు,ఉచితంగా పంపిణీ




**వి.ఆర్.పురం పెన్.పవర్.అక్టోబర్.23:**మండలంలోని రామవరంగ్రామంలో బుధవారం ఏ.ఎస్.డి.ఎస్.సంస్థ డైరెక్టర్,వి.గాంధీబాబు ఆధ్వర్యంలో గోదావరి వరదలుకారణంగా పూర్తిగా పంటలు నష్ట పోయిన రెండువందలమంది గిరిజన రైతులకువెయ్యి రూపాయలువిలువ చేసే నిత్యసర సరుకులు,కిట్స్,ఉచి తంగా పంపిణీ చేయడం జరిగింది.నిత్యసరసరుకులు పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ కారం లక్మీ,మాట్లాడుతూ ఇటీవలవచ్చిన వరదలువర్షాలు కారణంగాపంటలు నష్టపోయిన గిరిజన రైతులకు నిత్యావసర సరుకులు అందించి,నందుకు సంస్థఅధినేత పౌండర్,అండ్,డైరెక్టర్, వి.గాంధీబాబుకు కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమంలో రామవరం సర్పంచ్ కారం బుచ్చమ్మ,వి.హరిబాబు,ముల కనపల్లి క్లస్టర్,కోఆర్డినేటర్,నేరుపటి రవి,రామవరంక్లస్టర్, కోఆర్డినేటర్,జ్యోతి,ఏ.ఎస్.డి.ఎస్.సంస్థ సిబ్బంది.రైతులుతదితరులు పాల్గొ న్నారు.

## పర్యాటక ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలి



**ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ రాజ్**

**రంపచోడవరం, అక్టోబర్ 23 :-** ఏజెన్సీ ప్రాంత పర్యాటక ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రంపచోడవరం మండలం ఐ.పోలవరం పర్యటక ప్రాంతాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఈసంవత్సరం కార్తీక మాసంలో మైదాన ప్రాంతం నుండి పర్యటక ప్రాంతాలకు వచ్చిన పర్యాటకులకు కాలువలో స్నానాలకు దిగకుండా హెచ్చరికలకు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. పర్యటకులు ఎక్కడబడితే అక్కడ చెత్తా చెదారం వేయకుండా తగు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. కొంతమంది యువతి యువకులు ఈ పర్యటక ప్రాంతానికి వచ్చి తిరిగి వారి వారి గ్రామాలకు క్షేమంగా వెళ్లే విధంగా సాధ్యమైనంతవరకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ప్రాజెక్ట్ అధికారి వారి వెంట ఎపీఎం జి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలి..

- 11 కెవి లైన్ల కింద ఉన్న చెట్లు తొలగించే కార్యక్రమం చేపట్టారు.



**ఎటపాక, పెన్ పవర్, అక్టోబర్ 23 :**ఎటపాక మండల పరిధిలోని పురుషోత్తపట్నం ఫీడర్కి సంబంధించిన 11 కెవి పరిధిలోని రాయనిపేట,తాటాకులగూడం,మంగువాయి,పెనుబల్లి,కొండపల్లి,పాండురంగాపురం,వెంకటరెడ్డిపేట,పాటిమలగూడెం గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్తు లైన్ల కింద ఉన్న చెట్లను తొలగించే కార్యక్రమం లో భాగంగా విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది, విద్యుత్ వినియోగదారులు ఈ యొక్క అంతరాయానికి సహకరించగలరని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వెంకట రమణ రంపచోడవరం,అసిస్టెంట్ ఇంజనీర్ ఎం సూరిబాబులు ఓ ప్రకటనలో తెలిపారు,

## క్రీడామైదాన అభివృద్ధికి ఎమ్మెల్యే లక్ష విరాళం.



**రౌతులపూడి పెన్ పవర్ అక్టోబర్ 23.**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం ఏ. మల్లవరం గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ఆట స్థలం లేకపోవడంతో క్రీడా కార్యక్రమాలకు దూరమవుతున్నారనే విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా వెంటనే స్పందించారు. విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి క్రీడలు ఎంత ముఖ్యమో గుర్తించి, తన సొంత నిధుల నుండి లక్ష రూపాయల విరాళాన్ని క్యాష్ రూపంలో గురుకుల పాఠశాల అభివృద్ధి కోసం గురువారం పాఠశాల ఆవరణలో ప్రిన్సిపల్ శ్రీనివాస్ కు అందజేశారు. ఈ నిధులతో ఆట స్థలాన్ని అభివృద్ధి చేసి, విద్యార్థులు ఆడుకునేందుకు మరియు శిక్షణ పొందేందుకు అనుకూలమైన వాతావరణం సృష్టించాలని ఎమ్మెల్యే గురుకుల పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. స్థలాన్ని అందంగా తీర్చిదిద్ది చిన్నారులు సంతోషంగా ఆడుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాఠశాల పి ఈ టి అధికారులకు ఈ సందర్భంగా ఆమె సూచించారు.ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠ్య విద్యతో పాటు క్రీడలు కూడా అత్యంత అవసరమని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వం మాత్రమే కాదు, వ్యక్తిత్వ వికాసానికి కూడా దోహదపడతాయి అని ఆమె తెలిపారు. భవిష్యత్తులో ఈ పాఠశాల అభివృద్ధికి వ్యక్తిగతంగా మరియు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తానని గురుకుల విద్యార్థులకు ఆమె హామీ ఇచ్చారు. ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వసతుల విస్తరణపై ప్రత్యేక దృష్టి పెట్టిందని ఎమ్మెల్యే సత్య ప్రభరాజ సభముఖంగా తెలిపారు. గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులు, క్రీడా పరికరాలు, సాంకేతిక సదుపాయాల పెంపు పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె విద్యార్థులకు వివరించి తెలియజేశారు.ఎమ్మెల్యే సత్య ప్రభ సహకారం మరువలేనిది విద్యార్థులు, సిబ్బంది ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గురుకుల పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రహదారులు జలమయం

## డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నం పట్టించుకోని పంచాయతీ సిబ్బంది



**అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబర్23:**ఇటీవల కురిసిన భారీ వర్షానికి మాచవరం పంచాయతీలోని పలుకాలనీలు, రహదారులు జలమయం అయ్యాయి. మురుగుకాలువలలో పూడిక తీత పనులు చేపట్టకపోవడంతో వర్షపు నీరు రహదారులు నిండిపోతున్నాయి. నాగాబత్తులవారిపాలెం మురుగుకాలవలు పూడిక తీయకపోడంతో రహదారిపై మురుగునీరు పారుతుంది. పలు కాలనీలలో నీరు నిలబండడంతో అంటువ్యాధులు వ్యాప్తి చెందుతాయని ప్రజలు ఆందోళన చేందుతున్నారు. మాచవరం గ్రామ పంచాయతీకి మేజర్ పంచాయితీ అయినప్పటికి వర్షాకాలంలో డ్రైనేజీలను పూడికతీత పనులు చేపట్టాల్సి ఉండగా పంచాయతీ సిబ్బంది చేపట్టకపోవడంతో పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డ్రెయినేజీ వ్యవస్థను అభివృద్ధి కి కృషిచేయడమలేదని మండిడుతున్నారు. సమస్యలు తలెత్తుత్తున్న సమయంలో తూతూ మంత్రంగా పనులను చేపడుతున్నారు. డ్రెయినేజీ వ్యవస్థను మెరుగు పర్చేందుకు పటిష్ఠమైన ప్రాణాళికలు చేయకపోవడం పై ప్రజలు మండిడుతున్నారు. ఇప్పటికైనా రహదారులు పైన, పలు కాలనీలలో చేరిన వర్షపు నీరును బయటకు మళ్ళించేందుకు మురుగు కాలువల పనులు చేపట్టాలని పలు కాలనీవాసులు కోరుచున్నారు.

## మండలంలో అధికారుల ఆకస్మిక తనిఖీలు





**వై రామవరం, పెన్ పవర్, అక్టోబర్ 23** : మండలంలో చవిటి దిబ్బలు, దాలిపాడు సచివాలయాలను, గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలను, అంగన్వాడి కేంద్రాన్ని మండల స్పెషల్ ఆఫీసర్,( పి హెచ్ ఓ) దయానంద్, ఎంపీడీవో కే బాపన్న దొర గురువారం తనిఖీలు చేయడం జరిగిందని తెలిపారు.

అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఆరోగ్యం గురించి పిల్లలు బరువును, స్టాక్ ను చెక్ చేయడం జరిగిందన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, మెనూ ప్రకారం వంట చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అనంతరం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను, వసతి గృహాన్ని తనిఖీ చేయడం జరిగిందన్నారు. డొక్కా సీతమ్మ భోజన పథకం కూడా చెక్ చేసామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచనలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. సచివాలయాల సిబ్బంది గ్రామస్తులకు అందుబాటులో ఉండాలని సూచించడం జరిగిందని తెలిపారు.

## గోదావరి నదికి కార్తిక దీపం- కవల శ్రీనివాస్ విన్నూత్న ప్రయోగం

**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 23:** కార్తీకమాస పూజలలో భాగంగా తాళ్లపూడి రేవులో గోదావరి నది ఒడ్డున నెల రోజుల వెలిగేలా గౌతమేశ్వర స్వామి, సత్యనారాయణ స్వామి ఆలయాల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్తిక నందాదీపం అనే విన్నూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధ్యక్షుడు కవల శ్రీనివాస్, గణపతి యువజన సంఘం సహకారంతో గోదావరి గాలిని తట్టుకుని నిరంతరం వెలిగేలా అద్దాల పెట్టెలో కార్తిక దీపాన్ని ఏర్పాటు చేసారు. పురాణ ప్రవచనకర్త పరస రాధాకృష్ణ కార్తికదీపం ప్రాధాన్యతను గురించి చెప్పిన మాటలు విని గోదారమ్మకు కార్తిక దీపాన్ని ఏర్పాటు చేసినట్టు కవల శ్రీనివాస్ తెలిపారు.



అప్పుడప్పుడు నూనెని పోస్తూ వత్తిని సరిచేస్తూ నెలరోజులూ దీపం వెలిగేలా భక్తులు సహకరించాలని కవల శ్రీనివాస్ విజ్ఞప్తి చేసారు. కార్తిక నందాదీపం ప్రారంభ కార్యక్రమంలో పరస రాధాకృష్ణ, వెలుగుల అన్నవరం, డి.వి.వి.సత్యనారాయణ దంపతులు, కిల్లాని అప్పారావు, సింగం శివరామకృష్ణ, నందమూరి రాజు తదితరులు పాల్గొని ప్రదక్షిణలు చేసారు. ఎన్నడూ ఎక్కడా లేనివిధంగా గోదారమ్మకు కార్తిక దీపాన్ని ఏర్పాటు చేసిన కవల శ్రీనివాస్ మహిళా భక్తుల ప్రశంసలు అందుకుంటున్నారు.

## ఈ నెల 24,25న కె గంగవరంలో మెగా ఉచిత వైద్య శిబిరం.

**కె గంగవరం పెన్ పవర్ అక్టోబర్ 23:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కె.గంగవరం మండల కేంద్రం గంగవరంలో ఈ నెల 24, 25 తేదీల్లో రెండు రోజులపాటు మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి



వాసంశెట్టి సుభాష్ ప్రారంభించనున్న ఈ శిబిరాన్ని పైప్ లైన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, టీ ట్రీ హాస్పిటల్స్, ఫౌండేషన్ బెంగళూరు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.ఈ శిబిరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 8.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనుంది. అనుభవజ్ఞులైన నిపుణ వైద్యుల బృందం వివిధ విభాగాల్లో సేవలు అందించనున్నారు. బీపీ, షుగర్, ఇఎన్‌టీ, మెడ, తల, స్త్రీరోగాలు, గర్భాశయ క్యాన్సర్, రొమ్ము ఆరోగ్యం, పురుషుల ప్రోస్టేట్ సమస్యలు, కంటి పరీక్షలు, దంత పరీక్షలు, ఫిజియోథెరపీ నొప్పుల చికిత్స వంటి సేవలను ఉచితంగా అందించనున్నారు.అలాగే సిబిసి, ఆర్బిసి, బ్లడ్ గ్రూప్, ఈసీజీ, డిజిటల్ ఎక్స్‌రే వంటి రోగనిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహించి, మందులు మరియు కళ్లజోడులను కూడా పంపిణీ చేయనున్నారు. బీపీ, షుగర్, ఊబకాయం, క్యాన్సర్, మహిళా%–%శిశు ఆరోగ్యం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలను కూడా చేపడతారు.పూర్తిస్థాయి వైద్య పరికరాలు, మొబైల్ హాస్పిటల్ వాహనంతో ప్రజలకు సేవలు అందించనున్నారు. ఈ శిబిరాన్ని కె.గంగవరం, సత్యవాడ పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్యాలయం విజ్ఞప్తి చేసింది.

# కూటమి ప్రభుత్వ అభివృద్ధిని ప్రజలు గుర్తించాలి

- ప్రభుత్వ- వైసీపీలోనే కల్తీ మద్యం మాఫియా మూలాలు
- కూటమిలోకి వచ్చేందుకు వైసీపీకి చెందిన దంపతులు
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 23:** కుటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను, ప్రతిపక్ష వైసిపి పార్టీ వారు చేస్తున్న అరాచకాలను ప్రజలు గుర్తించాలని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కల్తీ మద్యం మాఫియా మూలాలు వైసీపీలో ఉన్నాయని , కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్ వైసీపీ అని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) విమర్శించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్తీ మద్యం లో వైసీపీ నేత,మాజీ మంత్రి జోగి రమేష్ అడ్డంగా దొరికిన ఇంకా కూటమిపై అర్ధం, పర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ పాలనలో జంగారెడ్డి గూడెంలో కల్తీ మద్యం తాగి 27 మంది ప్రాణాలు కోల్పోయారని, పరిశీలనకు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను రానివ్వకుండా ఇబ్బంది పెట్టారని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కల్తీ మద్యంపై స్పెషల్ టాస్క్ ఫోర్సు వేయడంతో వైసీపీ వారి గుండెల్లో భయం మొదలైందని ఆదిరెడ్డి వాసు అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించి 11 సీట్లకు పరిమితం చేసి ఇంట్లో కూర్చోబెట్టినా వైసీపీ నాయకులు నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. కల్తీ మద్యాన్ని నియంత్రణ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను ప్రవేశపెట్టారని, ఈ యాప్ వల్ల మద్యం విక్రయాల్లో పారదర్శకత ఉంటుందన్నారు. రాష్ట్ర విద్య ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ అస్ట్రేలియాలో పెట్టుబడులు పరిశ్రమలు కోసం కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కొనియాడారు. ఎనిమిదేళ్ళ క్రితం అస్ట్రేలియాకు నిలిచి పోయిన రొయ్య ఎగుమతులు లోకేష్ చొరవతో మళ్ళీ మొదలయ్యాయన్నారు. ఇప్పటికే గూగుల్, కాగ్నిజెంట్ తదితర సంస్థలు తెచ్చారని, కూటమి అజెండాను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ సహకారంతో సాధ్యమవు తోందన్నారు. స్థానిక వైసీపీ నాయకులు లోకేష్ కృషిని తక్కువ చేసి మాట్లాడు తున్నారని వైసీపీ పాలనలో కోడిగుడ్డు మంత్రి గుడివాడ అమరనాథ్ ఎంతో చేసినట్లు బిల్డప్ లు ఇస్తున్నారని, ఆయన చేసిన అభివృద్ధి ఎంతో ప్రజలకు తెలుసని ఆదిరెడ్డి వాసు విమర్శించారు. గూగుల్ ఏపీకి రావడంతో తమిళనాడులో రాజకీయ రగడ జరుగు తుందన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో వైసీపీ ఉండడం ప్రజల దౌర్భాగ్యమని శ్రీనివాస్ మండిపడ్డారు. జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక పోతున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోను, నగరంలోను మాజీ ఎంపీ, వైసీపీ నగర అధ్యక్షుడు మార్గాని భరత్ నీచ రాజకీయ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలో టీడీపీలో బిసి కార్పొరేషన్ చైర్మన్ గా చేసిన పాలిక శ్రీను 2019 ఎన్నికల్లో టీడీపీ ఓడిపోగానే వైసీపీలో భరత్ పక్కన చేరి చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ ను తిట్టారని, వైసీపీ అధికారం కోల్పోగానే మళ్ళీ టీడీపీలో చేరడానికి తమ ఇళ్ళ చుట్టూ తిరుగుతు న్నాడని ఆయన ఎద్దేవా చేశారు.

భరత్ పక్కన ఉండి పదవులు పొందిన దంపతులు బాలమురళీకృష్ణ, విజయ రాజ్యలక్ష్మి కూడా కూటమి పార్టీల్లో చేరడానికి తిరుగుతున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విమర్శించారు. చంద్రబాబు రాజమండ్రి జైలులో ఉన్న సమయంలో నారా భువనేశ్వరి పూజలు చేయడానికి దేవాలయానికి వెళితే దర్శనం చేయడానికి ఇబ్బంది పెట్టిరన్నారు. , అయినా తాము వారిని స్వాగతించమన్నారు. పార్టీ కష్ట కాలంలో, ప్రతిపక్షంలో ఉన్న సమయంలో తమ పార్టీ జెండా మోసిన వారిని తాము గౌరవించు కుంటామన్నారు.వైసీపీ వారు తమ చుట్టూ తిరుగుతున్నా వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే పరిస్తితిలో భరత్ లేరన్నారు.

. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులంతా ఒకటెన్నారు. ప్రతిపక్షంలో ఉండి పోరాడితేనే నాయకుడిగా ఎదుగుతారని ఆయన అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు పదవులు పొంది ప్రతిపక్షంలో ఉండగా అధికార పక్షంలో చేరడానికి వస్తున్న వారు స్వార్థ రాజకీయ నాయకులని ఆయన విమర్శించారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని బాలికలను తలిదండ్రులతోనే పంపించాలని, బయటకు వెళ్ళినప్పుడు ఆ వివరాలు రిజిస్టర్ లో సక్రమంగా నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. ఆడపిల్లల జోలికి వస్తే కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని, చర్యలు కఠినంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో కూటమి నాయకులు అనుశ్రీ సత్యనారా యణ, పిక్కి నాగేంద్ర, వై.శ్రీను, అడబాల రామకృష్ణారావు, అక్కిరెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వేగేశ్వరపురంలో సర్పంచ్ ఆదేశాలతో గోదావరి రేవులు పరిశుభ్రం





**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 23:** వేగేశ్వరపురం గ్రామంలోని కొత్తపేటలో మంచినీటి కుళాయి లేని కారణంగా మంచినీటి కోసం ఆ ఏరియా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం ఆ ఏరియా ప్రజలు సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశు రామారావుకి తెలియజేశారు. సర్పంచ్ వెంటనే స్పందించి త్రాగునీరు ఏర్పాట్లు చేయవలసిందిగా పంచాయతీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మంచినీటి కుళాయి ఏర్పాటు చేయడం జరిగింది అని పంచాయతీ సిబ్బంది తెలియజేశారు. అలాగే సర్పంచ్ ఆదేశాల మేరకు స్థానిక జూనియర్ కాలేజీ ఆవరణలో పేరుకుపోయిన వ్యర్థాలను కూడా తొలగించడం జరిగింది. కార్తీక మాసం సందర్భంగా గోదావరి రేవులను శుభ్రపరిచి, మహిళలకు రేవుల వద్ద వసతి సౌకర్యాలను కూడా కల్పించడం జరిగిందని సర్పంచ్ తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు సర్పంచ్ కి ధన్యవాదాలు తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తపరిచినారు, ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కిర్లంపూడిలో ఆకట్టుకున్న గౌరీదేవి వేషధారణలు.

**కిర్లంపూడి, పెన్ పవర్, అక్టోబర్ 23:** మండల కేంద్రమైన కిర్లంపూడి ఎల్లపు వారి వీధిలో గౌరీ దేవి అమ్మవారి ఉత్సవాలను పురస్కరించుకుని వేసిన గౌరీదేవి వేషధారణలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.గౌరీ సంఘం నాయకులు, పెంటకోట శ్రీరాములు,గౌరీ సంఘం సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు సంఘ సభ్యులు మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరములకు ఒకసారి గౌరీదేవిని నెలకొల్పడం ఆనవాయితీగా వస్తుందన్నారు.దానిలో భాగంగా గౌరీ వేషాలు వేస్తారని అందులో భాగంగా గౌరీ సంఘ సభ్యులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విచిత్ర వేషదారణలు వేస్తారన్నారు. ఈ వేషధారణలను కిర్లంపూడి , చిల్లంగి, జగపతినగరం పురవీధుల గుండా భారీ ఊరేగింపు నిర్వహించి తిరిగి మళ్ళీ గౌరీదేవి అమ్మవారిని నెలకొల్పిన దగ్గరకు తీసుకువస్తారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమంలో భాగంగా శక్తి వేషం, కాశీ కావిడి, రామలక్ష్మణులు, లవ కుశలు, జంగాలు, వాలి సుగ్రీవులు, పకీరు, విశ్వామిత్రుడు, ఇంకా వారు వేసిన అనేక వేషధారణలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## విద్యార్థుల కోసం ప్రత్యేక ఆధార్ క్యాంపులు



**వై రామవరం, పెన్ పవర్, అక్టోబర్ 23:** మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులలో చాలా మందికి ఆధార్ అప్డేట్ కాలేదని, వీరి కోసం ఆయా పాఠశాలల పరిధిలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు.

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మండలం పరిధిలో మొత్తం 112 పాఠశాలలలో 5597 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. వీరిలో చాలామందికి ఆధార్ అప్డేషన్ కానీ కారణంగా ప్రభుత్వం వీరందరికీ ఆధార్ స్పెషల్ క్యాంపులు నిర్వహించవలసిందిగా ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. ప్రత్యేక ఆధార్ క్యాంపులు షెడ్యూలు ప్రకారం విద్యాశాఖ అధికారులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సచివాలయం ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆధార్ అప్డేషన్ చేయించాలని ఆదేశించారు. అదేవిధంగా అంగన్వాడి బాలలకు కూడా ఆధార్ అప్డేట్ చేయించుటకు ఐసిడిఎస్ అధికారులు వారి యొక్క సిబ్బందికి సూచనలు జారీ చేయవలసిందిగా తెలియజేయడం జరిగిందన్నారు.


GOVERNMENT OF ANDHRA PRADESH
GSWS DEPARTMENT, APIIC Colony, AUTONAGAR
Vijayawada-520007, Andhra Pradesh

| From | To |
|---|---|
| M Siva Prasad, I.F.S., Director, GSWS Department, Vijayawada. | All the District Collectors in the State. |

GSWS/DS/2025/E/2973060, Dt: 14-10-2025

Sir/Madam,

Sub: GSWS Department – Mandatory Biometric Updates (MBUs)- Conduct of Aadhaar Special Camps from 23.10.2025 to 30.10.2025 at Schools – Requested to issue necessary instructions to DGOs, DDOs, MPDOs/MCs and DEOs– Regarding.

Ref: 1. Lr No: GSWS/DS/2025/E/2973060, Dated:16-09-2025 of the Director, GSWS Department of this office, Vijayawada.
2. Instructions of UIDAI during review meeting held 10.10.2025

*****

It is informed that, in continuation of the previous Aadhaar Special Camps for the month of September 2025, the GSWS Department has decided to conduct Aadhaar Special Camps from 23.10.2025 to 30.10.2025 at Schools, specially focus only on pending Mandatory Biometric Updates.

Further, the School Education Department in-coordination with UIDAI has shared 16,51,271 children in Andhra Pradesh are required to update their biometrics in Aadhaar.

## నేడు ఏలేశ్వరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మహా అన్నదానం.

**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 23:** స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో వెలసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం శుక్రవారం నిర్వహించనున్నట్లు యు వి ఆర్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ ఉమ్మిడి వెంకట్రావు గురువారం ప్రకటించారు. దేవీ నవరాత్రులు దుర్గాదేవి ఆలయం వద్ద ఘనంగా నిర్వహించిన అనంతరం చేయతలపెట్టిన మహా అన్నదాన కార్యక్రమాన్నినిర్వహిస్తున్నామన్నారు. పురప్రజలు అన్న దాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. కార్తీకమాసం విశిష్టత దృష్ట్యా నిష్ఠ నియమాలతో తయారుచేసిన ఆహారాన్ని అయ్యప్పస్వామీ భక్తులకు, శివ మాలదారులకు , భవాని భక్తులకు, సత్యదేవ మాలదారులకు ప్రత్యేకంగా దుర్గాదేవి అమ్మవారి సన్నిధిలో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వెంకట్రావు తెలిపారు. మహా



అన్నదాన కార్యక్రమం శుక్రవారం ఉదయం 10 గంటల నుండి ప్రారంభమవుతుందని తెలిపారు.

# వైసీపీలోనే కల్తీ మద్యం మాఫియా మూలాలు

- వైసీపీ నేత మార్గాని భరత్ రాజకీయ వ్యభిచారం
- కూటమిలోకి వచ్చేందుకు వైసీపీకి చెందిన దంపతులు
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 23**
కుటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను, ప్రతిపక్ష వైసిపి పార్టీ వారు చేస్తున్న అరాచకాలను ప్రజలు గుర్తించాలని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కల్తీ మద్యం మాఫియా మూలాలు వైసీపీలో ఉన్నాయని , కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్ వైసీపీ అని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) విమర్శించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్తీ మద్యం లో వైసీపీ నేత,మాజీ మంత్రి జోగి రమేష్ అడ్డంగా దొరికిన ఇంకా కూటమిపై అర్థం, పర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ పాలనలో జంగారెడ్డి గూడెంలో కల్తీ మద్యం తాగి 27 మంది ప్రాణాలు కోల్పోయారని, పరిశీలనకు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను రానివ్వకుండా ఇబ్బంది పెట్టారని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కల్తీ మద్యంపై స్పెషల్ టాస్క్ ఫోర్సు వేయడంతో వైసీపీ వారి గుండెల్లో భయం మొదలైందని ఆదిరెడ్డి వాసు అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించి 11 సీట్లకు పరిమితం చేసి ఇంట్లో కూర్చోబెట్టినా వైసీపీ నాయకులు నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. కల్తీ మద్యాన్ని నియంత్రణ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను ప్రవేశపెట్టారని, ఈ యాప్ వల్ల మద్యం విక్రయాల్లో పారదర్శకత ఉంటుందన్నారు. రాష్ట్ర విద్య ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ అస్ట్రేలియాలో పెట్టుబడులు పరిశ్రమలు కోసం కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కొనియాడారు. ఎనిమిదేళ్ళ క్రితం అస్ట్రేలియాకు నిలిచి పోయిన రొయ్య ఎగుమతులు లోకేష్ చొరవతో మళ్ళీ మొదలయ్యాయన్నారు. ఇప్పటికే గూగుల్, కాగ్నిజెంట్ తదితర సంస్థలు తెచ్చారని, కూటమి అజెండాను ప్రజలు అర్థం చేసుకో వాలన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ సహకారంతో సాధ్యమవు తోందన్నారు. స్థానిక వైసీపీ నాయకులు లోకేష్ కృషిని తక్కువ చేసి మాట్లాడు తున్నారని వైసీపీ పాలనలో కోడిగుడ్డు మంత్రి గుడివాడ అమరనాథ్ ఎంతో చేసినట్లు బిల్డప్ లు ఇస్తున్నారని, ఆయన చేసిన అభివృద్ధి ఎంతో ప్రజలకు తెలుసని ఆదిరెడ్డి వాసు విమర్శించారు. గూగుల్ ఏపీకి రావడంతో తమిళనాడులో రాజకీయ రగడ జరుగు తుందన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో వైసీపీ ఉండడం ప్రజల దౌర్భాగ్యమని శ్రీనివాస్ మండిపడ్డారు. జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక పోతున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోను, నగరంలోను మాజీ ఎంపీ, వైసీపీ నగర అధ్యక్షుడు మార్గాని భరత్ నీచ రాజకీయ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలో టీడీపీలో బిసి కార్పొరేషన్ చైర్మన్ గా చేసిన పాలిక శ్రీను 2019 ఎన్నికల్లో టీడీపీ ఓడిపోగానే వైసీపీలో భరత్ పక్కన చేరి చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ ను తిట్టారని, వైసీపీ అధికారం కోల్పోగానే మళ్ళీ టీడీపీలో చేరడానికి తమ ఇళ్ళ చుట్టూ తిరుగుతు న్నాడని ఆయన ఎద్దేవా చేశారు.

భరత్ పక్కన ఉండి పదవులు పొందిన దంపతులు బాలమురళీకృష్ణ, విజయ రాజ్యలక్ష్మి కూడా కూటమి పార్టీల్లో చేరడానికి తిరుగుతున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విమర్శించారు. చంద్రబాబు రాజమండ్రి జైలులో ఉన్న సమయంలో నారా భువనేశ్వరి పూజలు చేయడానికి దేవాలయానికి వెళితే దర్శనం చేయడానికి ఇబ్బంది పెట్టిరన్నారు.
, అయినా తాము వారిని స్వాగతించమన్నారు. పార్టీ కష్ట కాలంలో, ప్రతిపక్షంలో ఉన్న సమయంలో తమ పార్టీ జెండా మోసిన వారిని తాము గౌరవించు కుంటామన్నారు.వైసీపీ వారు తమ చుట్టూ తిరుగుతున్నా వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే పరిస్తితిలో భరత్ లేరన్నారు.
. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులంతా ఒకటెన్నారు. ప్రతిపక్షంలో ఉండి పోరాడితేనే నాయకుడిగా ఎదుగుతారని ఆయన అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు పదవులు పొంది ప్రతిపక్షంలో ఉండగా అధికార పక్షంలో చేరడానికి వస్తున్న వారు స్వార్థ రాజకీయ నాయకులని ఆయన విమర్శించారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని బాలికలను తలిదండ్రులతోనే పంపించాలని, బయటకు వెళ్ళినప్పుడు ఆ వివరాలు రిజిస్టర్ లో సక్రమంగా నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. ఆడపిల్లల జోలికి వస్తే కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని, చర్యలు కఠినంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో కూటమి నాయకులు అనుశ్రీ సత్యనారా యణ, పిక్కి నాగేంద్ర, వై.శ్రీను, అడబాల రామకృష్ణారావు, అక్కిరెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శిధిలావ్యవస్థలో పోలీస్ స్టేషన్ భవనం







**సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ 23:** తూర్పుగోదావరి జిల్లాలోని సీతానగరం మండలంలోని పోలీస్ స్టేషన్ పూర్తిగా శిథిలావ్యవస్థకు చేరింది. దశాబ్దాల కిందట నిర్మించిన భవనం కావడంతో పోలీస్ స్టేషన్ పైకప్పు పెచ్చులూడి పడుతోంది. దీంతో ఏ సమయంలో పెచ్చులు ఊడతాయో ఎప్పుడూ పైకప్పు కూలిపోతుందో అని పోలీసులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఉద్యోగం చేయాల్సి వస్తుందని పోలీసులు తమ ఆవేదనలను వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం కూడా వర్షాకాలంలో పోలీస్ స్టేషన్ అంతా కూడా వర్షం నీటితో కారుతోంది. దీంతో స్టేషన్కు సంబంధించి పలు రికార్డులు కూడా తడిసి ముద్దయిన సందర్భాలు కూడా లేకపోలేదని పోలీసులు చెబుతున్నారు. ఎన్నోసార్లు తమ ఆవేదనను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని పోలీసులు వాపోతున్నారు. గురువారం ఉదయం జి. మంగ హోంగార్డు స్టేషన్ సెంట్రీగా డ్యూటీ చేస్తుండగా పైకప్పు పెచ్చు ఊడి ప్రక్కన పడడంతో ప్రమాదం తప్పింది. స్టేషన్ పాత పడటంతో ఎప్పుడు కూలుతుందో ఎవరికి ఎవరి ప్రాణాలకు ముప్పుందో అని అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ఉద్యోగం చేయాల్సి వస్తుందని మొత్తం మీద స్టేషన్లో గదులన్నీ కూడా వర్షం వస్తే కారుతున్నాయి. ప్రజలకు రక్షణ కల్పించే రక్షక భటులకు రక్షణ లేదని భటులు వాపోతున్నారు. ఉన్నత అధికారులు స్పందించి నూతన పోలీస్ స్టేషన్ త్వరి గతిన నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# వాడపల్లిలో కోటి సంతకాల రచ్చబండ

పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి





**ఆత్రేయపురం,పెన్ పవర్ అక్టోబర్ 23 :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో గురువారం జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా సేకరణ రచ్చబండ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ కోనసీమ జిల్లా పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్ హాజరయ్యారు. కార్యక్రమానికి ముందు నేతలు కోనసీమ తిరుమలగా పేరుపొందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెనుక ఉన్న కళ్యాణ మండపంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నవంబర్ 28న జరగబోయే నియోజకవర్గ ర్యాలీ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జగ్గిరెడ్డి, జక్కంపూడి విజయలక్ష్మి, పాటి శివకుమార్ లు ఆవిష్కరించారు. మొదటి సంతకం జక్కంపూడి విజయలక్ష్మి చేయగా, అనంతరం చిర్ల జగ్గిరెడ్డి కూడా సంతకం చేసి ప్రజల్లో సంతకాల సేకరణను ప్రారంభించారు.
తదుపరి మండల కన్వీనర్లు, మండల పరిశీలకులు, గ్రామ పరిశీలకులకు కోటి సంతకాల సేకరణ పాంప్లెట్లు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు జవాబుదారీతనం ముఖ్యం: ఆర్.డి.ఓ మల్లిబాబు

**కరప,పెన్ పవర్, అక్టోబర్ 23:** రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్ మల్లిబాబు గురువారం కరప మండల రెవెన్యూ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులతో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యంగా, ప్రజల ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్), మాటల ద్వారా ప్రతిస్పందన వ్యవస్థ (ఐవీఆర్ఎస్) ద్వారా స్వీకరించిన వినతులు, వాటి పరిష్కార ప్రక్రియపై ఆయన కూలంకషంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవహారాల్లో అనవసరమైన ఆలస్యం జరగకుండా, ప్రజలు తమ సమస్యలకు వెంటనే పరిష్కారం పొందేలా గ్రామ అధికారులు కృషి చేయాలని ఆర్.డి.ఓ మల్లిబాబు స్పష్టం చేశారు. "పాలనా వ్యవస్థ ప్రజలకు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అందుకే ఈ ఫిర్యాదుల వ్యవస్థలను బలంగా ఉపయోగించుకోవాలి. వినతి అందిన వెంటనే, నిర్దేశించిన కాల పరిమితిలోగా దానిని పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి" అని ఆయన గ్రామ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా, పరిష్కారం కాకుండా మిగిలిపోయిన కొన్ని అంశాలపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తూ, వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో గ్రామ అధికారుల పనితీరు, గ్రామాల్లో భూమి సంబంధిత సమస్యల ప్రస్తుత పరిస్థితి, రెవెన్యూ పత్రాల నిర్వహణపై ఆయన వివరాలు అడిగారు. ఈ సందర్భంగా, గ్రామ అధికారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కూడా అధికారి ఆలకించారు. ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడానికి నిబద్ధతతో పనిచేయాలని, ఏ విషయంలోనూ అలసత్వం వహించవద్దని మల్లిబాబు సూచించారు. ఈ సమావేశంలో తాహశీల్దార్ తుమ్మల దుర్గాప్రసాద్ తో పాటు ఇతర రెవెన్యూ సిబ్బంది కూడా పాల్గొన్నారు.



# వాడపల్లి వెంకన్నకు భక్తుల విరాళం





**ఆత్రేయపురం పెన్పవర్ అక్టోబర్ 23 :** కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వేంచేసి యున్న కలియుగ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం తెలుగు రాష్ట్రాల భక్తులతో కిటకిటలాడుతోంది. శ్రీ దేవి భూదేవి సమేత అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై ఉన్న ఈ స్వయంభు క్షేత్రాన్ని దర్శించుకునేందుకు ప్రతి రోజు వేలాది మంది భక్తులు తరలివస్తున్నారు.
గురువారం స్వామివారిని దర్శించుకున్న భక్తులు ఆలయంలో కొనసాగుతున్న నిత్య అన్నదాన పథకానికి విరాళాలు సమర్పించారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా గన్నవరం గ్రామానికి చెందిన బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి%-%వాణి దంపతులు, తమ కుటుంబ సభ్యులతో కలిసి రూ.1,01,116 విరాళంగా సమర్పించారు.
వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ఆశీర్వదించగా, ఆలయ ఉప కమిషనర్ ఎన్.ఎస్. చక్రధరరావు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు

## పని గంటలు తగ్గించాలి, కనీస వేతనం చెల్లించాలి

**కరప, పెన్ పవర్,అక్టోబర్ 23:** రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పని గంటలు పెంచుతూ చేసిన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, తక్షణమే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని ఎనిమిది గంటల పని విధానం కొనసాగించాలని సిఐటియు జిల్లా కోశాధికారి మలక వెంకటరమణ ప్రభుత్వాన్ని కోరారు. స్కీం వర్కర్లకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనం చెల్లించాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. గురువారం కరపలో భవన నిర్మాణ కార్మికుల భవనంలో సిఐటియు కరప నగర విస్తృత సమావేశం మేరీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కోశాధికారి మలక వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మిక సంఘం బోర్డును తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అంతేకాక, రవాణా రంగం కార్మికులకు, అసంఘటిత రంగం కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు సిఐటియు పోరాడుతుందని స్పష్టం చేశారు. అనంతరం కరప మండల సిఐటియు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీకి కన్వీనర్ గా పి. వీరవేణి, కో కన్వీనర్ లుగా కె. సత్య, వీర్రాజు, కె. సత్య, ఆర్. వెంకటలక్ష్మి తో పాటు మరో ఎనిమిది మంది కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. మొత్తం 13 మందితో కూడిన మండల కన్వీనింగ్ కమిటీ ఏర్పడింది. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, సుధా, అనంతలక్ష్మి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## కిర్లంపూడిలో ఆకట్టుకున్న గౌరీదేవి వేషధారణలు.





**కిర్లంపూడి, పెన్ పవర్, అక్టోబర్ 23:** మండల కేంద్రమైన కిర్లంపూడి ఎల్లపు వారి వీధిలో గౌరీ దేవి అమ్మవారి ఉత్సవాలను పురస్కరించుకుని వేసిన గౌరీదేవి వేషధారణలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.గౌరీ సంఘం నాయకులు, పెంటకోట శ్రీరాములు,గౌరీ సంఘం సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు సంఘ సభ్యులు మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరములకు ఒకసారి గౌరీదేవిని నెలకొల్పడం ఆనవాయితీగా వస్తుందన్నారు.దానిలో భాగంగా గౌరీ వేషాలు వేస్తారని అందులో భాగంగా గౌరీ సంఘ సభ్యులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విచిత్ర వేషదారణలు వేస్తారన్నారు. ఈ వేషధారణలను కిర్లంపూడి , చిల్లంగి, జగపతినగరం పురవీధుల గుండా భారీ ఊరేగింపు నిర్వహించి తిరిగి మళ్ళీ గౌరీదేవి అమ్మవారిని నెలకొల్పిన దగ్గరకు తీసుకువస్తారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమంలో భాగంగా శక్తి వేషం, కాశీ కావిడి, రామలక్ష్మణులు, లవ కుశలు, జంగాలు, వాలి సుగ్రీవులు, పకీరు, విశ్వామిత్రుడు, ఇంకా వారు వేసిన అనేక వేషధారణలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# ధాన్యం సేకరణలో టార్గెట్లు వద్దు.

- ప్రతి గింజ కొనుగోలు చేయాలి.
- కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు.



**మండపేట. పెన్ పవర్.అక్టోబర్ 23 :**రాష్ట్రంలో ఈ సీజన్లో పండిన ధాన్యం సేకరణకు ఎలాంటి టార్గెట్లు విధించకుండా రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం మద్దతు ధరకు సేకరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకర్ రావు డిమాండ్ చేశారు. విజయవాడ లోని రాష్ట్ర పౌర సరఫరా శాఖ కార్యాలయం లో గురువారం పౌర సరఫరా సంస్థ వైస్ చైర్మన్ మేనేజంగ్ డైరెక్టర్ ఎస్ ఢిల్లీ రావు ను ఆయన కలిశారు. ఈ సందర్భంగా వినతి పత్రాన్ని అందజేశారు. మండపేట లోనీ మీడియా తో మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఖరీఫ్ 2025లో పండిన వరి పంటకు ఏ విధమైన టార్గెట్ లేకుండా ప్రతి గింజలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో 2025 కు సంబంధించి ఖరీఫ్ లో వచ్చిన వరి దిగుబడి ఆధారంగా ప్రతి ధాన్యపు గింజలు రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ వారిచే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి జిల్లాలోని అన్ని ఆర్బిఎస్ కేంద్రాలలో ధాన్యం కొనుగోలుకు చేసేందుకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ప్రతి జిల్లాలో రైతు భరోసా కేంద్రం లో జిల్లా అంతట ఒక యూనిట్ గా చేసి రైతులు ధాన్యం తమకు నచ్చిన రైస్ మిల్లుల్లో అమ్ముకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతి జిల్లాలో పడిన పంటకు టార్గెట్లు నిర్ణయించినట్లు తెలిసిందన్నారు. రైతు పండించిన పంట కొంతమేరకు ప్రభుత్వం కొనుగోలు చేసి మిగిలింది కొనుగోలు చేయకపోవడం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. ఏ విధమైన టార్గెట్లు లేకుండా రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు విధించిన టార్గెట్లను పెంచి రైతు దగ్గర ఉన్న మొత్తం ధాన్యం కొనుగోలు చేస్తూ ప్రతి జిల్లాను ఒక యూనిట్ గా పరిగణించాలన్నారు. అన్ని రైస్ మిల్లులు ఆ జిల్లాలోని ఆర్ బి ఎస్ లో కనబడే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తక్షణం రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో లీగల్ ప్రతినిధి వడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ.



**మండపేట. పెన్ పవర్. అక్టోబర్ 23 :**ఇటీవల వివిధ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుని ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్న 25 మందికి రూ.12,79,254/-లు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయ్యాయి. చెక్కులను మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, ఆయా వార్డు, గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మోల్ డే



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 23:** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ దేవరపల్లి చెన్నారావు నేతృత్వంలో రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మోల్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రసాయనశాస్త్రంలో మోల్ అనే భావన చాలా ప్రముఖమైన పాత్ర పోషిస్తుందని, రసాయనశాస్త్రాన్ని అభ్యసించే ప్రతి విద్యార్థి మోల్ గురించి తప్పనిసరిగా తెలుసుకోవాలని, మోల్ లేదా అవగాడ్రో సంఖ్య గుర్తుకి వచ్చే విధంగా ప్రతీ సంవత్సరం అక్టోబర్ 23వ తేదీన మోల్ డే ని కళాశాలలో నిర్వహిస్తామని తెలిపారు. రసాయనశాస్త్ర అధ్యాపకుడు వారణాసి మల్లికార్జున శర్మ విద్యార్థులకు మోల్ యొక్క ప్రాధాన్యతను, మోల్ కు ఇతర పదాలకు మధ్య ఉన్న సంబంధాలను వివరించారు. ఈ సందర్భంగా మోల్ మరియు రసాయన శాస్త్రంలో దాని అనువర్తనాలు అనే అంశంపై నిర్వహించిన జాతీయ స్థాయి ఆన్ లైన్ క్విజ్ లో వివిధ రాష్ట్రాలనుండి 250 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బాలరాజు, గణిత విభాగాధిపతి ఝాన్సీ దేవి, ఫిజిక్స్ అధ్యాపకుడు గోపాలకృష్ణ, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా. పి.వి.వి.సత్యనారాయణ మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థిని అత్యాచారం కేసులో నిందితులు అరెస్టు - రిమాండ్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 23:**నగరంలో సంచలనం సృష్టించిన హాస్టల్ విద్యార్థిని అత్యాచారం కేసులో నిందితులను టు టౌన్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కి పంపించమని దక్షిణ మండలం డిఎస్పి ఎస్ భవ్య కిషోర్ తెలిపారు. స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్లో గురువారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఆ బాలికతో ముందుగా పరిచయం ఉన్న ఆలమూరు మండలం జొన్నాడ గ్రామానికి చెందిన పాము అజయ్, రావులపాలెం మండలం, రావులపాడు గ్రామానికి చెందిన కాగితపల్లి సత్య స్వామి లు హాస్టల్ వద్దకు వచ్చి బాధితురాలితో మాట్లాడి దీపావళి సామాన్లు కొనడానికి వెళుతున్నట్లు మాయమాటలు చెప్పి బాలిక ను మోటర్ సైకిల్ ఎక్కించుకొని వెళ్లినట్లు ఆమె తెలిపారు. రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న గురు రెసిడెన్సి లాడ్జికి తీసుకువెళ్లి అజయ్ అనే యువకుడు ఆ బాలిక పై అత్యాచారం చేసి, అతని స్నేహితుడు సత్యస్వామి తో మళ్లీ హాస్టల్ వద్దకు దిగబెట్టి నట్లు డిఎస్పి తెలిపారు. సమయం మించి హాస్టల్ కు వచ్చిన బాలిక పరిస్థితిని గమనించిన హాస్టల్ వార్డెన్ జరిగిన సంఘటన తెలుసుకొని బాలిక తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చిందన్నారు. అనంతరం తల్లిదండ్రులు, హాస్టల్ వార్డెన్ కలిసి 2 టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. పోక్సో కేసు నమోదు చేసి నిందితుల కోసం రెండు బృందాలతో గాలించామన్నారు. టూ టౌన్ సీఐ శివ గణేష్, ఎస్సై టి ఎన్విఎస్ శ్యాంసుందర్ లు నిందితులను రైల్వే స్టేషన్, రైల్వే పార్సెల్ కార్యాలయం వద్ద అనుమానస్పదంగా తిరుగుతుండగా అరెస్టు చేశామని డిఎస్పి భవ్య కిషోర్ తెలిపారు. ఐదవ అదనపు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ లో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు ఆమె తెలిపారు. సంఘటన జరిగిన 24 గంటల్లోపు కేసులో ప్రతిభ చూపి



నిందితులను అరెస్టు చేసిన సిఐ శివ గణేష్, ఎస్ ఐ శ్యాంసుందర్, పోలీస్ సిబ్బంది భానుమూర్తి, రబ్బాని, మహేష్ కుమారు, నాగబాబు, బాలసుబ్రహ్మణ్యం లను జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ అభినందించినట్లు ఆమె తెలిపారు. హాస్టల్ల్ వార్డెన్లకు బాలికల సంరక్షణ పట్ల శాఖ పరంగా కొన్ని సూచనలు చేశామని, శక్తి టీములను ఏర్పాటు చేశామని, నగరంలోని లాడ్జి యజమానులు మైనర్లకు రూములు ఇవ్వవద్దని నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో టూ టౌన్ సీఐ శివ గణేష్ పాల్గొన్నారు.

# మండపేట మున్సిపాల్టీ. కంట్రోల్ రూమ్ ఏర్పాటు.



**మండపేట. పెన్ పవర్.అక్టోబర్ 23 :**భారీ వర్షాల కారణం తో మండపేట పురపాలక కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసినట్లు మునిసిపల్ కమిషనర్ టీవీ రంగారావు పేర్కొన్నారు. సిబ్బందికి విధులు కేటాయించినట్లు చెప్పారు. పట్టణ పరిధిలో పారిశుధ్య నిర్వహణ , నీరు నిలువ ఉండడం, వీధి దీపాల సమస్యలు పురపాలక సంఘం కు సంబంధించి ఇతర ఫిర్యాదులు ఏమైనా ఉన్న మండపేట పురపాలక సంఘ కార్యాలయం లో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ ద్వారా గాని లేదా వాట్సాప్ ద్వారా ఫొటోస్ (లోకేషన్) తో సమాచారం ఇవ్వాలన్నారు. మండపేట పురపాలక సంఘం హెల్ప్ లైన్ నెంబరు 9849906527

# మందపల్లిలో శ్రీ శనేశ్వర స్వామి దేవస్థానంలో నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం




**కొత్తపేట,పెన్ పవర్, అక్టోబర్ 23:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలోని శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి దేవస్థానంలో శుక్రవారం ఉదయం 9:30 గంటలకు నూతన ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరగనుంది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానంద రావు హాజరుకానున్నారు. ఆయన సమక్షంలో కొత్తగా నియమితులైన ధర్మకర్తలు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ పెద్దలు, మాజీ దేవస్థానం చైర్మన్లు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు.దేవస్థానం సహాయ కమిషనర్ కార్యనిర్వాహణాధికారి దారపురెడ్డి సురేష్ బాబు మీడియా మిత్రులను ఆహ్వానిస్తూ, కార్యక్రమాన్ని తమ మాధ్యమాలలో ప్రసారం చేయవలసిందిగా కోరారు.

# వరి పంట కోతపైప్రయోగాత్మక శిక్షణ..



**అడ్డతీగల, పెన్ పవర్, అక్టోబర్23:** అడ్డతీగల మండలంలో గురువారం వరి పంట కోత ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అడ్డతీగల మండలంలో 74 వరి పంట కోత ప్రయోగాలు నిర్వహిస్తున్నామని దీనిపై గ్రామ వ్యవసాయ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సిహెచ్ శివ శ్రీనివాస్ తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో స్టాటిస్టికల్ ఆఫీసర్ సత్యనారాయణ పంట కోత ప్రయోగాలు ఏ విధంగా నిర్వహించాలో వివరించారు. మరియు డివైఎస్ఓ శ్రీదేవి పాల్గొన్నారు. సహాయ వ్యవసాయ సంచాలకులు సావిత్రి మాట్లాడుతూ ప్రయోగాలను సక్రమంగా నిర్వహించాలని మరియు దాని విశిష్టతను తెలియజేశారు. మండలంలోని చుట్టూ ప్రక్కల గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కోనసీమ అభివృద్ధికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వినతి

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలం





**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 23:**క్రొత్తపేట: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను గురువారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మర్యాదపూర్వకంగా కలిశారు.
నియోజకవర్గ అభివృద్ధి, రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాల కోసం ఆయన వివిధ అంశాల్లో నిధుల మంజూరుకు వినతులు చేశారు.ఎమ్మెల్యే సత్యానందరావు రావులపాలెం జాతీయ రహదారి నుంచి వాడపల్లి వరకు ఏటిగట్టు రహదారి నిర్మాణం, నియోజకవర్గంలోని 12 గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి రూ.18.33 కోట్లు, అలాగే గోదావరి డెల్టా ఆధునీకరణ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు.అలాగే, దినదినం వెలుగొందుతున్న కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని ఉప ముఖ్యమంత్రి దర్శించమని ఆహ్వానం పలికారు.ఈ వినతలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యే సత్యానందరావు అభివృద్ధి కార్యక్రమాలకు వేగం అందేందుకు అనేక ప్రయత్నాలు చేపడతామని తెలిపారు.

# మావోయిస్టు బంద్ పిలుపుమేరకు ముమ్మరంగా వాహనాలు తనిఖీ..



**అడ్డతీగల,పెన్ పవర్, అక్టోబర్ 23:** గురువారం అడ్డతీగల మండలం వేటమామిడి జంక్షన్లో రాత్రి అడ్డతీగల సీఐ బి. నరసింహమూర్తి, ఎస్సై వినోద్ ఆధ్వర్యంలో శుక్రవారం మావోయిస్టుల భారత్ బంద్ పిలుపుమేరకు వాహనాలు తనిఖీ ముమ్మరంగా నిర్వహించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, వాహన పత్రాలను పరిశీలించిఎక్కడ నుండి ఎక్కడికి వెళుతున్నది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈతనిఖీలలో అడ్డతీగల పోలీస్ సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి





**జిల్లా ఉద్యాన శాఖాధికారి సిరిల్**

**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 23 :** రైతులు మేలైన యాజమాన్య పద్ధతులను పాటిస్తూ సాగులో అధిక ఉత్పత్తులు సాధించాలని జిల్లా ఉద్యాన శాఖాధికారి టి.వి.సిరిల్ అన్నారు. మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో ఆయిల్ పామ్, కర్ర పెండలం సాగుపై గురువారం నిర్వహించిన అవగాహనా సదస్సులో సిరిల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల ఉద్యాన శాఖాధికారిణి కె. సత్య శైలజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ నీటి వసతులున్న వ్యవసాయ క్షేత్రాల్లో ఆయిల్ పామ్ తోటలు సాగు చేస్తే రైతులు అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగుబడితో పాటు రెట్టింపు ఆదాయం లభిస్తుందని, ఈ పంట ప్రకృతి వైపరీత్యాలను సైతం తట్టుకుంటుందని తెలిపారు. చీడపీడల బెడద తక్కువగా ఉంటుందని, ఎకరానికి 8 నుంచి 12 టన్నుల వరకు దిగుబడితో పాటు సుమారు రూ.లక్ష వరకు ఆదాయం వస్తుందన్నారు. పామాయిల్ పంటలో మూడు సంవత్సరాల పాటు ఇతర అంతర పంటలను సాగు చేసుకోవచ్చని తెలిపారు. మూడున్నర ఏళ్లకు పంట ప్రారంభమవుతుందని, 30 ఏళ్ల వరకు దిగుబడి ఇస్తుందని వివరించారు. నీటి వసతి ఉన్న ప్రతీ రైతు పంటను సాగు చేసుకోవచ్చని తెలిపారు. రైతులు పామాయిల్ సాగు చేసే దిశగా కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, రైతులకు పెట్టుబడి ప్రోత్సాహం కింద రాయితీలు అందజేస్తుందని పేర్కొన్నారు. ఉద్యాన శాఖ ద్వారా రైతులు అందుబాటులో ఉన్న ప్రభుత్వ రాయతీలను ఈ సందర్భంగా ఆయన వివరించారు తీగ జాతి కూరగాయలు సాగు చేసే రైతులు శాశ్వత పందిళ్లు వేసుకోవడానికి ఎకరానికి లక్ష రూపాయలు, అలాగే ఆయిల్ పామ్ తోటల సాగుకు నూరు శాతం రాయితీతో పాటు మొదటి నాలుగు సంవత్సరాలకు కలిపి ఎరువులు, పురుగుమందులు నిమిత్తం ఎకరానికి రూ. 8 వేల నాలుగు వందలు రాయితీని ప్రభుత్వం అందిస్తోందని ఆయన తెలిపారు. పెద్దాపురం ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ ఎం. జానకి కర్ర పెండలం సాగులో రైతులు నాణ్యమైన దిగుబడులు సాధించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఎరువులు వాడకం, అలాగే యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. అనంతరం క్షేత్రస్థాయిలో కర్ర పెండలం పంటలను పరిశీలించి రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు సిహెచ్ అపర్ణ, గ్రామ వ్యవసాయ సహాయకుడు కె. రాంప్రసాద్, గ్రామ పెద్దలు సానిపిన రామకృష్ణ, మద్దిపూడి వెంకటేశ్వరరావు, దవులూరి రాజేష్, మాదిరెడ్డి రామకృష్ణ, తుమ్మలపల్లి దుర్గారావు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## సీసీ డ్రైనేజీలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ముప్పిడి



**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 23:** మండలంలోని తాడిపూడి గ్రామంలో గురువారం కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సీసీ డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 13.50 లక్షల రూపాయలు జిల్లా పరిషత్ నిధులతో మంజూరైన సీసీ డ్రైనేజీలకి శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక సొసైటీ అధ్యక్షులు నామా వెంకట సుబ్బారావు(కొండబాబు) మాట్లాడుతూ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీ లావణ్య, ఏఎంసీ చైర్మన్ నాదేళ్ల శ్రీరామ్, అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఎన్ సి డి సిడి 4.0 సర్వే చేయాలి




**-వైద్యాధికారి కె.ఎన్. శ్రీ నివాస్**

**అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబరు 23:** ఇటీవల కాలంలో క్యాన్సర్ వ్యాధికి అధికం ప్రజలు గురవుతున్నారని గ్రామస్థాయిలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రాథమిక వైద్యాధికారి కె.ఎన్. శ్రీనివాస్ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి వైద్యాధికారి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి. అప్పారావు ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బిపి షుగర్ ఓరల్ కేన్సర్ బెస్ట్ కేన్సర్ , సర్వేకల్ కేన్సర్ పై సర్వే చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న 10 సచివాలయాల 18 సం.లు నిండినవారికి 30 సం.లు కలిగిన మహిళలకు ఇంటింటికి సర్వే ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఇటీవలకాలంలో అధికంగా కేన్సర్ వ్యాధికి గురవుతున్నారని గుణంకాల ద్వారా తెలియ వచ్చిందని వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం ఇంటింటికి సర్వే కార్యక్రమం చేపట్టిందని అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో ఇంటింటికి సర్వేను గ్రామ సర్పంచ్ ప్రజల సహకారంతో ఎమ్ ఎల్ హెచ్ పి, సిహెచ్ఓ ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు సర్వేను చేయాలన్నారు. వారానికి 75 మంది చొప్పున వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి సర్వే పూర్తిస్థాయిలో చేయాలని సూచించారు. ఈ సమావేశంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తాడిపూడిలో ఉచిత మెగా వైద్య శిబిరం




**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 23:** మండలంలోని తాడిపూడి గ్రామంలో స్థానిక సొసైటీలో సొసైటీ అధ్యక్షులు నామా వెంకట సుబ్బారావు(కొండబాబు) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిభిరాన్ని ప్రారంభించిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యభద్రత కోసం ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరంలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, అన్ని రకాల వ్యాధులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా వైద్య పరీక్షలు జరిపి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీ లావణ్య, ఏఎంసి చైర్మన్ నాదేళ్ల శ్రీరామ్, మండల వ్యవసాయ అధికారిణి రుచిత, వైద్య సిబ్బంది, సొసైటీ కార్యదర్శి బొర్రా రామచంద్రం, అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిటి వరం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్




**జగ్గంపాలెంలో కూటమి నాయకులు**

**గంగవరం, పెన్ పవర్, అక్టోబర్ 23:** పేదల పాలిటి వరం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ అనే మండలానికి చెందిన కూటమి నాయకులు జగ్గంపాలెం జీఎం పాలెం గ్రామాల్లో ప్రజలకు వివరించారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమం పై కూటమి నాయకులు ఇంటింటి ప్రచారంలో భాగంగా గురువారం మండలములోని జగ్గంపాలెం జీఎం పాలెం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గడం వల్ల నిత్యవసర సరుకుల ధరలు తగ్గడం జరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ తగ్గించడం వల్ల ఆదాయం కోల్పోయినప్పటికీ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు టిడిపి నాయకులు పల్లాల వెంకటరెడ్డి పాము అర్జున నీలాలమ్మ రాఘవరెడ్డి కనిగిరి రాంబాబు చిన్న వెంకటరమణ ముసలయ్య పావని సత్యనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా జీవితంతో పెనవేసుకున్న గ్రంథం భగవద్గీత-మనోహర్ చైతన్య ప్రభు




**గోపాలపురం,పెన్ పవర్ అక్టోబర్ 23:** ఆధ్యాత్మిక గ్రంథమైన భగవద్గీత మానవ జీవితంకు సంబంధించిన సత్యాలను చెబుతుందని వరంగల్ నిట్ ఆచార్యులు డాక్టర్ మనోహర్ చైతన్య ప్రభు అన్నారు.మండలంలోని వాదాలకుంట గ్రామంలో గీత లివ్ గీత (ఇస్కాన్ భగవద్గీత పాఠశాల) మెంటర్ వెలగా కళ్యాణి ప్రసాద్ ఆధ్వర్యంలో గిరి గోవర్ధన గిరిపూజ మహా మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు.హిమాచల్ ప్రదేశ్ ఐఐటి మండి డైరెక్టర్ డాక్టర్ లీల పురుషోత్తమ ప్రభుజి ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి మనోహర చైతన్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాది దేవుడైన శ్రీకృష్ణ భగవానుడు కేవలం ఏడు సంవత్సరాల ప్రయాణంలోనే చేసిన అద్భుత లీల గోవర్ధన గిరి పర్వతాన్ని ఎత్తడం అన్నారు.దేవతలరాజైన ఇంద్రుడు గర్వాన్ని అన్న తనను శరణు వేలిన భక్తుల రక్షణ కొరకు ఎడమ చేతి చిటికెన వేలు పై ఏడు రోజులపాటు గోవర్ధన పర్వతం ఎత్తి ప్రళయకాల వర్షం నుండి గ్రామ వాసులను రక్షించిన రోజు అన్నారు.ప్రజలకు రక్షణ కల్పించి వారిని కాపాడి రాజ ధర్మాన్ని నిర్వర్తించారన్నారు.అటువంటి దేవ దేవుడు స్మరించుకుంటూ కృతజ్ఞతా పూర్వకంగా గోవర్ధనగిరి మహోత్సవ పూజను నిర్వహించుకోవడం ఆనందదాయకం అన్నారు.మారుమూల గ్రామంలో ఇటువంటి గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కళ్యాణి ప్రసాద్ దంపతులను అభినందించారు.కృష్ణ భగవానుడు చూపిన వేదజ్ఞానసారమైన భగవద్గీతను ప్రతి ఒక్కరు చదివి అందులోని జ్ఞానాన్ని గ్రహించాలన్నారు.మానవ జీవితంలో జరిగే ఎన్నో అద్భుతాలు ఆనాడు దేవదేవుడైన శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీత రూపంలో అందించారన్నారు.ప్రతినిత్యం భగవద్గీతను పారాయణం చేయడం ద్వారా శారీరక మానసిక ఉత్తరం నుండి ఉపశమనం పొందవచ్చు అన్నారు.ప్రతినిత్యం చదవడం వల్ల ఎన్నో జన్మల పుణ్యాన్ని మన సొంతం చేసుకోవచ్చున్నారు.కార్యక్రమంలో భాగంగా గిరి గోవర్ధన పూజ,గోపూజ,కార్తీక దామోదర హారతి,లక్ష్మీనారాయణ వన మహోత్సవం,కలియుగ ధర్మమైన హరినామ సంకీర్తన వంటి కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామంలో పర్యటిస్తూ హరినామ సంకీర్తన చేశారు.ఈ కార్యక్రమంలో గోపాలపురం,జంగారెడ్డిగూడెం,ఉయ్యాల గూడెం టైగర్ గ్రామానికి చెందిన సుమారు 250 మంది భక్తులు పాల్గొన్నారు.ప్రతి ఒక్కరూ దామోదర భగవాన్ కి హారతి ఇచ్చి గిరి ప్రదక్షణ చేసి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహా ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో సభ్యులు మీనాక్షి,రుక్మిణి,లలిత,ఉషారాణి,గరిష్మా,కుసుమ,దేవి తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకా తిరుమలలో కోటి 50 లక్షలతో పార్క్ నిర్మాణం-ఎమ్మెల్యే మద్దిపాటి




**గోపాలపురం,పెన్ పవర్ సెప్టెంబర్ 23:** నియోజకవర్గంలోని ద్వారక తిరుమలలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పుణ్యక్షేత్రం వద్ద సుమారు కోటి 50 లక్షల రూపాయల నిధులతో ఆధ్యాత్మిక పార్కు నిర్మాణం చేపట్టనున్నట్లు గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు అన్నారు.చిన్న తిరుపతి పేరుతో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న ద్వారకాతిరుమల పుణ్యక్షేత్రాన్ని ఎమ్మెల్యే మద్దిపాటి గురువారం సందర్శించారు.అక్కడ ఉన్న లింగయ్య చెరువు ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పుణ్యక్షేత్రానికి సుదూర ప్రాంతాల నుండి ఎంతో మంది భక్తులు వస్తుంటారన్నారు.ఇక్కడ ఏర్పాటు చేయబోయే ఆధ్యాత్మిక పది పార్కు వారికి ఆహ్వానాన్ని పలికే విధంగా ఉండాలన్నారు.లింగయ్య చెరువు హద్దులను గుర్తించాలని అలాగే ఆలయం వద్ద రహదారి ప్రధాన కూడలిలో ఆక్రమణలను తొలగించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.పార్కు నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కోరారు.ఆయన వెంట నాయకులు అధికారులు ఉన్నారు.

# ఉపాధి హామీ సిబ్బంది తో అడ్డతీగల ఎంపీడీవో సమావేశం..



**అడ్డతీగల, పెన్ పవర్, అక్టోబర్ 23**: గురువారం అడ్డతీగల మండలం లోఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్,కంప్యూటర్ ఆపరేటర్, జే. ఈ లను, ఏ పి ఓ సమక్షం లో ఈ కేవైసీ ,కంపోస్టు వంటిఅంశాలపై ఎఫ్. ఏ లకు టి.ఏ లకు రివ్యూ చేయటం జరిగింది మరియు కంప్యూటర్ ఆపరేటర్లను రిజెక్ట్ అకౌంట్ , ఆధార్ సీడింగ్ అంశాలపై రివ్యూ కార్యక్రమం నిర్వహించారు. జే.ఈ లను అయిపోయిన పనులను సిద్ధం చేసి ఉంచాలని,పనులు లేని గ్రామాల్లో పనులు శాంక్షన్ కు పంపమని ఎంపీడీవో కుమార్ ఆదేశించారు.

అనంతరం దోమ కార్యాలయం నుండి వచ్చిన బ్లూ ఫార్మ్స్,రిజిస్టర్ ఫీల్డ్ అసిస్టెంట్ లకు అందజేశారు . పైవిషయాలను ఏ పి ఓ లను పర్యవేక్షణ చేయమని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో బి చిరంజీవి రావు జేఈలు టి.ఏ లు పాల్గొన్నారు.

# అనపర్తి రైల్వే స్టేషన్లో జన్మభూమి ఎక్స్ ప్రెస్ హాల్ట్

- అమృత్ పథకంలో రూ.39 కోట్ల తో అనపర్తి సమీప రైల్వే స్టేషన్ల అభివృద్ధి
- కేంద్ర రైల్వే మంత్రి , ఎంపీ, కూటమి నాయకులకు కృతజ్ఞతలు
- జగన్ కు ఫ్యాక్షన్ తప్ప మరో పదం తెలియదు
- మీడియా సమావేశంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 23**

అనపర్తి నియోజకవర్గం ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరే విధంగా అనపర్తి రైల్వే స్టేషన్ లో జన్మభూమి ఎక్స్ ప్రెస్ హాల్ట్ ఏర్పాటు అవుతుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. 1996- 97లో అప్పటి ఎమ్మెల్యే స్వర్గీయ మూలారెడ్డి కృషిచేసి అనపర్తి లో గోదావరి ఎక్స్ ప్రెస్ ను హాల్ట్ కల్పించారని, 2014 – 2019లో అప్పటి ఎమ్మెల్యేగా తాను అప్పటి ఎంపీ మురళీమోహన్ కృషితో రత్నాచల్ , శేషాద్రి ఎక్స్ ప్రెస్ లను హాల్ట్ కల్పించామన్నారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, జగన్ ప్రభుత్వం ఐదేళ్లలోనూ మాజీ ఎంపీ భరత్ జన్మభూమి హాల్ట్ మీద హామీలు, ప్రగల్భాలు పలకడం తప్ప చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేసారు. 2024 ఎన్నికల్లో తాను,ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చామని హామీ ను నిలబెట్టుకున్నామన్నారు.

ఇందుకు సహకరించిన కేంద్ర రైల్వే మంత్రి రాజమండ్రి ఎంపీ, రైల్వే ఉన్నత అధికారులకు బిజెపి నాయకుడు ఉన్నికృష్ణన్, కూటమి నాయకులకు నియోజవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అనపర్తి నియోజకవర్గం ఫైనాన్స్ వ్యాపారస్తులు విజయవాడ ,విశాఖపట్నం నగరాలకు వెళ్లేందుకు జన్మభూమి ఎక్స్ప్రెస్ అనువుగా ఉంటుందన్నారు. అమృత్ పథకం 1 లో భాగంగా రూ.39 కోట్ల రూపాయల వ్యయంతో అనపర్తి, బిక్కవోలు, మండపేట రైల్వే స్టేషన్ల ను అభివృద్ధి పరుస్తున్నామని అన్నారు. కేశవరం రైల్వే గేట్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామని, అదేవిధంగా లక్ష్మీ నరసాపురం, ఇల్లపరు లో కూడా ఫ్లైఓవర్లు నిర్మాణనికి ప్రతిపాదనలు ఉన్నాయన్నారు.

**రాయవరం బాణా సంచా పేలుడు బాధితులకు రూ.15 లక్షల రూపాయలు నష్టపరిహారం**

ఇటీవల కోనసీమ జిల్లాలోని రాయవరం లో బాణా సంచా పేలుడు లో మృతి చెందిన బాధితుల కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.15 లక్షల రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల సమక్షంలో నష్ట పరిహారం చెల్లిస్తామన్నారు. ప్రకృతి విపత్తుగా అందిస్తున్న ముఖ్యమంత్రి కి నల్లమిల్లి కృతజ్ఞతలు తెలిపారు.

**జగన్ కు ఫ్యాక్షన్ తప్ప మరో పదం తెలియదు**

రాష్ట్రంలో గత ఐదేళ్లు అరాచక పాలన సాగించిన జగన్ కు ఫ్యాక్షన్ అనే పదం తప్ప మరో పదం తెలియదని నల్లమిల్లి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు బాగా లేనప్పుడు కేంద్ర ప్రభుత్వం వద్దని చెప్పినప్పటికీ జగన్ మూర?ంగా 17 మెడికల్ కాలేజీలను ఒకేసారి ప్రారంభించరన్నారు. జగన్ 1000 కోట్లు మాత్రమే నిధులు విడుదల చేశారని, రూ .600 కోట్ల కాంట్రాక్టర్లకు బకాయిలు పడ్డారని, మరో ఎనిమిది వేల కోట్లు ఖర్చు పెడితే గాని కాలేజీలు పూర్తి కామన్నారు. ఈ పరిస్థితుల్లో పి 4 మంచి ప్రత్యామ్నాయమన్నారు. పార్టీ కేడర్ పై జగన్ కు నియంత్రణ లేదని క్షేత్రస్థాయిలో తిరగలేదని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, బిజెపి నాయకులు బొమ్మల దత్తు కొల్లివెలసి హారిక, అడబాల రామకృష్ణ, జుత్తుగ సూర్యకుమారి, లక్ష్మీ ప్రసన్న , కె .సతీషు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమానికి ప్రాధాన్యత: ఎమ్మెల్యే పల్లా



**గాజువాక : పెన్ పవర్, అక్టోబర్23** కొండవాలు ప్రాంతాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.జీవీఎంసీ 74 వ వార్డు,వియ్యపువానిపాలెం వద్ద 2.18 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు నగర మేయర్ పీలా శ్రీనివాసరావు,వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి,సంక్షేమం లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు చెప్పారు.ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసే బాధ్యత తీసుకుంటున్నానని చెప్పారు.దీర్ఘకాలిక సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు.కొండవాలు ప్రాంతాలతో ముడిపడి ఉన్న వార్డులో ప్రత్యేక నిధుల ద్వారా మెట్ల మార్గాలు,రోడ్లు, కాలువల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు.రాజకీయాల కన్నా అభివృద్ధి తనకు ముఖ్యమని,ఈ విషయంలో అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తానని చెప్పారు.మోడల్ వార్డుగా 74ను తీర్చిదిద్దేందుకు కావలసిన సహకారం అందిస్తానని తెలిపారు.ఈ సందర్భంలో ఇటీవల ఓ ప్రమాదంలో దుర్మరణం చెందిన మహిళ కుటుంబాన్ని పరామర్శించారు.కార్యక్రమంలో నాయకులు పల్లా రమణ,వార్డు టిడిపి అధ్యక్షుడు వియ్యపు కొండబాబు,అప్పలనాయుడు,చిన్నోడు,సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విలువైన సమయాన్ని వృథా ద చేసుకోకుండా చూడవలసిన బాధ్యత అందరిపైనా ఉంది.





## ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి. పాటంశెట్టి సూర్యచంద్ర

**కిర్లంపూడి,పెన్ పవర్, అక్టోబర్ 23:** విద్యార్థులు తమ విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా చూడవలసిన బాధ్యత అందరిపైనా ఉందని జగ్గంపేట నియోజకవర్గం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాఠం శెట్టి సూర్యచంద్ర అన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ లలో వీడియో గేమ్స్ తో పాటూ అనవసర వీడియోలు చూస్తూ బాల్య దశలో వారి విలువైన సమయాన్ని వృథా కావడానికి విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ముఖ్యంగా బాధ్యతారాహిత్యంతో ఉన్న పాలకులు, అధికారుల నిర్లక్ష్యం కూడా ఒక ప్రధాన కారణమని పాటంశెట్టి సూర్యచంద్ర ఆక్షేపించారు.పాలకులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకే పరిమితం కాకుండా ప్రతి గ్రామంలో విద్య, వైద్యం, పారిశుధ్యం మరింత అభివృద్ధి కోసం నిరంతర ప్రయత్నం చాలా బలంగా చేయాలని పాటంశెట్టి సూర్యచంద్ర కోరారు.

ప్రజా సమస్యల పరిస్కార పర్యటనలో భాగంగా పాటంశెట్టి సూర్యచంద్ర జగ్గంపేట నియోజకవర్గంలోని కిర్లంపూడి మండలం శృంగరాయుని పాలెం గ్రామ పర్యటించారు.ఈ సందర్భంగా విద్యార్థులలో శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఆ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు,తల్లితండ్రులు పాఠశాలలో నిరూపయోగంగా ఉన్న మరుగుదొడ్లు, నిరుపయోగంగా ఉన్న ఆటస్థలం సమస్యలను పరిష్కరించాలని సూర్యచంద్ర దృష్టికి తీసుకువచ్చారు. సూర్యచంద్ర మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర వికాసానికి విద్యతో పాటు క్రీడలు ఎంత ముఖ్యమో వివరించారు. క్రీడలు పిల్లలలో నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి మరియు క్రమశిక్షణను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.

నిరూపయోగంగా ఉన్న మరుగుదొడ్లను,తరగతి గదులను, దారి మార్గం సమస్యలను,ఆట స్థలాన్ని బాగుచేసి వెంటనే విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని విద్యా శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ కు,ఉన్నత అధికారులకు ట్విట్టర్ , ఈమెయిల్ , పిజిఆర్ఎస్ ,ప్రభుత్వ అధికారిక వెబ్సైట్ ల ద్వారా సమస్య తెలిసేలా చేసి సమస్య పరిష్కారానికి ప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తామని పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు.

# మహిళలకు రక్షణ కల్పించలేని టీడీపీ కూటమి ప్రభుత్వం రాజీనామా చేయాలి

ఈవీఎం ఎమ్మెల్యే అసమర్ధత వల్ల మహిళలపై అత్యాచారాలు

24 గంటలూ మద్యం తాగించడం వల్ల మహిళలపై దాడులు

బాలికల వసతి గృహం వద్ద జోరు వర్షంలో భరత్ ఆధ్వర్యంలో ధర్నా



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 23**

కూటమి ప్రభుత్వ అసమర్థ, అరాచక పాలనలో రాష్ట్రంలో నిత్యం మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని మాజీ ఎంపీ,రాజమండ్రి సిటీ వైసీపీ అధ్యక్షుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ మండిపడ్డారు.మహిళలకు రక్షణ కల్పించలేని టీడీపీ కూటమి ప్రభుత్వం తక్షణం రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్తానిక గణేష్ చౌక్ బాలికల వసతి గృహంలోని విద్యార్థినిపై జరిగిన అత్యాచారానికి నిరసన వ్యక్తం చేస్తూ గురువారం వసతి గృహం వద్ద భరత్ ఆధ్వర్యంలో ధర్నా జరగింది.జోరున వర్షం కురుస్తున్నా వైసీపీ శ్రేణులు ధర్నా చేసి టీడీపీ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మార్గాని భరత్ మాట్లాడుతూ, టీడీపీ కూటమి ప్రభుత్వం హయాంలో రోజూ , బాలికలపై మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా యని,తెలియకుండా ఇంకా ఎన్నో జరుగుతున్నాయని ఆరోపించారు.24 గంటలూ మద్యం విక్రయించి తాగించడం వల్ల మహిళలపై దాడులు పెరిగాయని ఆయన విమర్శించారు. సిటీలో ఈవీఎం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అసమర్థత వల్ల నియోజకవర్గంలో మహిళలపై దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడే ఒక మహిళను ప్రేమ పేరుతో మోసగించి గర్భవతిని చేసి పిండాన్ని చిదిమేశారని భరత్ మండిపడ్డారు. నేడు బాలికల వసతి గృహంలోని విద్యార్థినిని బయటకు తీసుకువెళ్ళి అత్యాచారం చేయడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ వసతి గృహంలోని బాలికలకు రక్షణ లేదని, ఇదంతా ఈవీఎం ఎమ్మెల్యే అసమర్థత వల్లనే జరుగుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. ధర్నాకు పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా వైసీపీ శ్రేణులు తమ ఆందోళన కొనసాగించాయి. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గౌతమ్ ,భవాని ప్రియ, అను యాదవ్ పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించాల్సిందే





**గంగవరం, పెన్ పవర్,అక్టోబర్ 23:**రహదారి భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాల్సిందేనని నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు తప్పవని రంపచోడవరం రవాణా శాఖ అధికారి రాజేష్ గంగవరం ఎస్ఐ వెంకటేష్ హెచ్చరించారు. గురువారం స్థానిక వై జంక్షన్ లో వారు విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు రహదారి భద్రతా నియమాలను ఉల్లంఘించిన వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించి జరిమానాలు విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే ప్రమాదాలు జరిగి కుటుంబాలు రోడ్డుపాలవుతాయన్నారు. అలాగే వాహనాలకు సంబంధించిన రికార్డులు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న 31 మంది కి 34335 రూపాయలు జరిమానాలు విధించారు. గత వారం రోజుల్లో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో ఒకరి పైన బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న ఇద్దరి పైన కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై వెంకటేష్ తెలిపారు. వీరి వెంట గంగవరం పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# సీసీ రోడ్లు చెరువులుగా - డ్రైనేజీ లేని కొత్తపేటలో నీట మయమైన వీధులు





**మోకాలి లోతు నీటిలో విద్యార్థినిల ఆవేదన**

**కొత్తపేట, పెన్ పవర్, అక్టోబరు23:**కొత్తపేటలో గురువారం కుండపోతగా కురిసిన వర్షాలతో పట్టణం వర్షపు నీటిలో మునిగిపోయింది. సరైన డ్రైనేజీ సదుపాయం లేకుండా సీసీ రోడ్లు వేయడంతో తక్కువ ఎత్తులో ఉన్న వీధుల్లో వర్షపు నీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రత్యేకంగా ప్రియదర్శిని కాన్వెంట్ గర్ల్స్ హై స్కూల్ పరిసర ప్రాంతం బురద మయంగా మారింది. స్కూల్ సైకిల్ స్టాండ్ నీటమునిగిపోయి విద్యార్థినిలు సైకిళ్లు తీయడానికే వీలు లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. మోకాలి లోతు నీటిలోంచి రోడ్డుపైకి రావడం కోసం విద్యార్థినిలు నానా అవస్థలు పడుతున్నారు.స్కూల్ గ్రౌండ్ చెరువుగా మారడంతో పిల్లలు కిందికి దిగేందుకు ఏర్పాటు చేసిన ర్యాంపు మార్గంగా వర్షపు నీరు నేరుగా స్కూల్ ప్రాంగణంలోకి చేరుతుంది. ఫలితంగా పిల్లలు, తల్లిదండ్రులు, టీచర్లు భయాందోళనకు గురవుతున్నారు.స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తూ డ్రైనేజీ సదుపాయం లేకుండా రోడ్లు వేసి ప్రజల్ని ఇంత కష్టాల్లోకి నెట్టారు. ప్రతీ సారి వర్షం పడితే ఇలాగే మునిగిపోతున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి సరైన డ్రైనేజీ నిర్మించాలి అని డిమాండ్ చేస్తున్నారు.

ప్రజలు, విద్యార్థులు కష్టాల్లో వర్షపు నీటిలో తడుస్తూ ప్రయాణం చేయడం కొత్తపేటలో ప్రతీ సారీ ఇది ఒక సన్నివేశంగా మారింది.

# తెలుగు విశ్వ విద్యాలయం ఉప కులపతిగా ఆచార్య మునిరత్నం నాయుడు బాధ్యతలు స్వీకరణ





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 23**
తెలుగు భాషా పరిరక్షణకు అంకితభావంతో కృషి చేస్తానని, స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయ సాధనకు పునరంకిత మవుతానని ఉప కులపతి డి. మునిరత్నం నాయుడు పేర్కొన్నారు. గురువారం బొమ్మూరు లో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఉపకులపతిగా ఆచార్య డి. మునిరత్నం నాయుడు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, సాహిత్యవేత్తలు పాల్గొన్నారు.

ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆచార్య డి. మునిరత్నం నాయుడు మాట్లాడుతూ, తెలుగు భాషా పరిరక్షణ, అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ విశ్వవిద్యా లయం ఎన్టీఆర్ మానస పుత్రిక అని, తెలుగు తల్లి గౌరవం పెంచే ఆవిష్కరణలలో ఒకటని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సమానాభివృద్ధి దృష్ట్యా రాజమహేంద్రవరం, శ్రీశైలం, వరంగల్, హైదరాబాద్‌లలో పీఠాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. మొదటి ఉపకులపతి ఆచార్య దోణప్ప శతజయంతి ఉత్సవాలు ఈ ఏడాది నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయం పరిధిలో 22 విభాగాలు ఉన్నాయని, అందులో భాషా పీఠం, చరిత్ర%-%సంస్కృతి పీఠం ముఖ్యమైనవని పేర్కొన్నారు. విద్యార్థుల ఆసక్తికి అను గుణంగా కొత్త కోర్సులు ప్రవేశ పెడుతు న్నామని, రాజమహేంద్రవరం కేంద్రంలో తెలుగు ఎం.ఏ., శ్రీశైలంలో సంస్కృతి, చరిత్ర విభాగాల్లో ఎం.ఏ., పీహెచ్‌డీ, కూచిపూడి సిద్ధేంద్ర కళాక్షేత్రంలో నృత్యానికి సంబంధించిన సర్టిఫికేట్, డిప్లొమా కోర్సులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రిజిస్ట్రార్, ఇతర ప్రధాన విభాగాల అధికారులను, సిబ్బంది నియామకాలు పూర్తి చేసుకుని, 2026 జనవరి నాటికి పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభించేందుకు సన్నద్ధం అవుతున్నామని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 400 కిపైగా తెలుగు భాషా సంఘాల సూచనలు తీసుకుని, తెలుగు భాషను ప్రోత్స హించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

నవోదయ పాఠశాలలు, సీబీఎస్ఈ పాఠశాలల్లో మూడవ భాషగా తెలుగు బోధన ప్రవేశపెట్టడం జరుగుతోందని వెల్లడించారు.

**మాతృభాషలో విద్యా బోధనే ఎన్టీఆర్ ఆశయం బీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి**

ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, మాతృభాషలో విద్యా బోధన చేయాలనే దృఢమైన సంకల్పమే మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయమని పేర్కొన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం పునర్వైభవం దిశగా అడుగులు వేస్తోందని అన్నారు.

త్వరలో లైబ్రరీ అభివృద్ధి, ప్రాంగణంలో మౌలిక సదుపాయాల కల్పన, రహదారులు , భవన మరమ్మత్తులు చేపడతామని వివరించారు. యూనివర్శిటీ అభివృద్ధి కోసం తన పరిధిలో రూ.30 లక్షల నిధులు సమీకరించినట్లు తెలిపారు. భూములను సర్వే చేయించి, కాంపౌండ్ వాల్ నిర్మాణం, ఆక్రమణల తొలగింపు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంలో పీఠాధిపతి శ్రీశైలం ప్రాంగణం డాక్టర్ ముసుగు శ్రీనివాస్ రావు, పారిస్ తెలుగుపై పరిశోధన చేసిన డేనియల్ నెజర్స్, ఓ. ఎస్. డి. డాక్టర్ వి. నిరీక్షణ బాబు, తెలుగు విశ్వ విద్యాలయం ప్రముఖ కవి డాక్టర్. బిక్కి కృష్ణ, ప్రముఖ కూచిపూడి గురువులు దుర్గాప్రసాద్ రావు, ప్రిన్సిపాల్ కూచిపూడి,
డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, తెలుగు విశ్వవిద్యాలయం మురళి రత్నాల, తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో అడ్డు అదుపులేని నాటు సారా వ్యాపారం.





- నాటు సారా అమ్మకాలు గుడి, బడి, బలహీన వర్గాల ఇళ్ళ మధ్యే.
- మద్యం ఒక ఆదాయ వనరుగా నడుస్తున్న ప్రభుత్వాల తీరు మారాలి.
- రాష్ట్రవ్యాప్తంగా మద్యపానాన్ని నిషేధించాలి.

**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 23:** పట్టణంలో నాటు సారా వ్యాపారానికి అడ్డూ అదుపూ లేకుండా పోయింది. మూడు పువ్వులు ఆరుకాయల చందాన పట్టణంలో నాటు సారా వ్యాపారం విశృంఖలంగా విస్తరించింది. ఏలేరు జలాశయం పరివాహక అటవీ ప్రాంతాలు, మర్రి వీడు, జె అన్నవరం, ఏలేరు నదికి ఆవల ఉండే అటవీ ప్రాంతాలు, అప్పన పాలెం శివార్లలో ఉన్న కొండల చెంతన, మండల పరిధిలోని పలు గ్రామాల్లో పంట పొలాల మధ్యలో ఇబ్బడి ముబ్బడిగా నాటు సారా తయారీ కేంద్రాలు ఉన్నాయి. ఎక్సైజ్ శాఖ అధికారులు ఎన్నిసార్లు నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులు చేసినప్పటికీ అరికట్టడంలో విఫలం అవుతున్నారనే చెప్పాలి. దీంతో నాటు సారా ఎక్కడ తయారైన ఏలేశ్వరం పట్టణంలో రిటైల్ సేల్ దుకాణాలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోయాయి. అప్పల పాలెం లో సుమారు 10 నాటు సారా హెూల్ సేల్, రిటైల్ దుకాణాలు ఉన్నాయని ప్రజల నుంచి ఆరోపణలు ఉన్నాయి. గిరిజన ప్రాంతాల్లో తయారైన నాటు సారా రవాణాకు అధికారులు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. స్థానికంగా నంది వీధి, కప్పల చెరువు చుట్టుప్రక్కల వీధుల్లో, లింగవరం కాలనీ స్కూల్ ప్రాంతంలో, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, జూనియర్ కాలేజ్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పాడుబడిన పి డబ్ల్యు డి గెస్ట్ హౌస్ ప్రాంతాల్లో నాటుసార రిటైల్ సేల్ కేంద్రాలు ఉన్నాయి. అలాగే శివాలయం దగ్గర్లో, కొన్ని వ్యాయామ కళాశాలల ప్రాంగణాల్లో నాటు సారాకు కొదవేలేదు. పవిత్రంగా చూడాల్సిన బడి, గుడి ప్రాంతాల్లో కూడా విచ్చలవిడిగా నాటు సార అమ్మబడుతుంది అంటే సంబంధిత ఎక్సైజ్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రజలు విమర్శలు గుప్పిస్తూ ఆరోపిస్తున్నారు. ఇక్కడ కొన్ని ప్రాంతాలను మాత్రమే ప్రస్తావించడం జరిగింది కానీ, మండలంలో నాటు సారా ఏరులై పారుతోందనే చెప్పాలి. దీనికి



కారణం ప్రభుత్వ విధానాలే. కాయకష్టం చేసి తెచ్చుకున్న కూలీ డబ్బులతో మద్యం కొని తాగాలి అంటే కుటుంబ ఖర్చులకు ఇవ్వడానికి డబ్బులు మిగలవు. ప్రభుత్వం అధిక ధరలకు మద్యం రేట్లు పెంచడంతో అనేకమంది మందుబాబులు చవకగా దొరికే నాటు సారా వైపే మొగ్గు చూపు తున్నారు. రెండు లీటర్ల నాటు సారా 400 నుంచి 500 రూపాయలకు, రిటైల్ సెల్ లో 1 ప్యాకెట్ 20 రూపాయలు, చిన్నవి అయితే రెండు ప్యాకెట్లు 25 రూపాయలు గా ఉన్నాయి. నాటు సారా సేవించడం వల్ల అనారోగ్యం పాలు అవుతున్నామని తెలిసి కూడా మందుబాబులు గతి లేని పరిస్థితుల్లో వ్యసనాన్ని మానుకోలేక నాటు సారా వైపే మొగ్గు చూపుతున్నారు. తప్పు ఎవరిది అంటే నాటు సారాన్ని అదుపు చేయలేని ప్రభుత్వాన్నిదా? లేక మద్యం ఒక ఆదాయ వనరుగా అధిక రేట్లకు అమ్ముతున్న పాలకులదా? అనే ప్రశ్నలు ఉద్భవిస్తే ముమ్మాటికి ప్రభుత్వ విధానాలే. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం వ్యసనపరులైన మందుబాబుల కుటుంబాలను అస్తవ్యస్తం చేస్తున్న మద్యాన్ని పూర్తిగా నిషేధించి, మద్యం రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దాలని ప్రజలు కోరుకుంటున్నారు. మద్యం ప్రధాన ఆదాయ వనరుగా భావిస్తున్న ప్రభుత్వాలు నడుస్తున్నంత కాలం బడుగు వర్గాల జీవన ప్రమాణాలు మరింత దిగజారుతూనే ఉంటాయి. రాష్ట్రవ్యాప్తంగా సంపూర్ణ మద్యపాన నిషేదం విధించి, సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దేందుకు పాలకులు ఆలోచనలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే సంపూర్ణ మద్యపాన నిషేధం చేయాలని పలు గ్రామాల నుండి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నరసన్న దీపోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్తె వందనంబిక..

**కార్తీక వన సమారాధనకు లక్ష రూపాయిలు విరాళం వందనంబిక..**



**కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 23:** కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దీపోత్సవ కార్యక్రమం రెండో రోజు ఘనంగా నిర్వహించారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్యే కుమార్తె వందనాంబిక దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీపాలంకరణ చేపట్టి మెట్ల వద్ద స్వామివారి పాదాలకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కార్తీక వన సమారాధనకు లక్ష రూపాయలు విరాళం కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గౌరవ అధ్యక్షులు బదిరెడ్డి దొర, గ్రామ సర్పంచి కర్రి లక్ష్మీ సరోజ గణేష్ లు, కటకం చలం, అడ్డాల శ్రీనివాస్, సుంకర శ్రీను, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సిగినాపల్లి రంగురాళ్ల క్వారీలో తవ్వకాలు నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్టు:

**ఆటవీశాఖ రేంజ్ అధికారి ప్రశాంతి కుమారి**



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్ అక్టోబరు 23 :** జీకే వీధి మండలం సిగినాపల్లి రంగురాళ్ల క్వారీలో తవ్వకాలు నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు పెదవలస ఇన్చార్జి రేంజ్ అధికారి కె: ప్రశాంతి కుమారి తెలిపారు. గురువారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లా డుతూ సిగినాపల్లి రంగురాళ్ల క్వారీలో తవ్వకాలను కట్టడి చేసేందుకు అదనపు సిబ్బందితో గస్తీ నిర్వహి స్తున్నామన్నారు. బేస్ క్యాంప్, స్ట్రైకింగ్ పోర్సు సిబ్బందితో గస్తీ నిర్వహిస్తున్నామన్నారు. క్వారీ ప్రాంతంలో 144సెక్షన్ అమలు చేయడం జరిగిందన్నారు. తాజాగా క్వారీలో తవ్వకాలకు ప్రయత్నించిన గోతులను సమ్మెంట్ కాంక్రీట్తో పూడ్చివేశామన్నారు. అయితే కొత్తపాలెం గ్రామానికి చెందిన గెమ్మెలి చిట్టిబాబు. రకొండ గ్రామానికి చెందిన భీమవరం గణేశ్, బూదరాళ్ల గ్రామానికి చెందిన ఉప్పల బాలాజీలు కొండపైన తవ్వకాలు నిర్వహిస్తూ అటవీశాఖ సిబ్బందికి పట్టుబడ్డారన్నారు. ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసు కొని తవ్వకాలకు ఉపయోగించిన సామగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ముగ్గురు నిందితులపై ఏపీ పారెస్టు యాక్ట్ 1957 ప్రకారం పలు సెక్షన్లపై కేసులు నమోదు చేశామన్నారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపర్చామన్నారు. క్వారీ వద్ద తవ్వకాలకు ఎవరు ప్రయత్నించినా కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పారెస్టు సెక్షన్ అధికారి పి. నూకరాజు, ఎన్టీవో డి. గోపి పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ వైద్య సేవలు యథావిధిగా కొనసాగుతాయి

- జిల్లా కో ఆర్డినేటర్ డా పి ప్రియాంక




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్23**
డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్య సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ వైద్య సేవలందించే క్రమంలో జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని జిల్లా కోఆర్డినేటర్ పి. ప్రియాంక గురువారం తెలిపారు. వైద్య సిబ్బంది అసోసియేషన్ పిలుపు మేరకు వైద్య సేవల నిలుపుదల సమ్మె కొనసాగుతున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా రూ.250 కోట్లను విడుదల చేసిందన్నారు. రాష్ట్ర స్థాయి జిల్లా అధికారులు నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ సేవలను పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని తెలిపారు.

జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో, జి.ఎస్.ఎల్. మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ జి.ఎస్.ఎల్. కాన్సర్ హాస్పిటల్ లలో డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్య సేవ పథకం కింద ఉచిత వైద్య సేవలు యథాతథంగా కొనసాగుతున్నాయని ఆమె స్పష్టం చేశారు. సమ్మె ప్రభావం కారణంగా ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవల ద్వారా రోగులను డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్య సేవలు కొనసాగిస్తున్న ఆసుపత్రులకు తరలించే చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఇందుకోసం వైద్యమిత్రాలు టీమ్ లీడర్లను సంప్రదించి అవసరమైన సహాయం పొందవచ్చని సూచించారు. ఉచిత వైద్య సేవలకు సంబంధించి ఏవైనా సమస్యలు లేదా సహాయం అవసరమైతే క్రింది నంబర్లను సంప్రదించాలని జిల్లా అధికారులు తెలిపారు:

# విశ్రాంత ఉద్యోగుల అనుభవాలు భవితరాలకు ఆదర్శం



- చైర్మన్ కొల్లు వెంకటేశ్వరరావు
- పెనుమళ్ళ పిఏసిఎస్ సీఈఓ గుమ్మడి అప్పలరాజుకు ఘన సన్మానం

**కాజులూరు, పెన్ పవర్, అక్టోబర్ 23:**పదవీ విరమణ చేసిన విశ్రాంత ఉద్యోగుల అనుభవాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలవాలని పెనుమళ్ళ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కొల్లు వెంకటేశ్వరరావు అన్నారు. పెనుమళ్ళ పిఏసిఎస్‌లో సుదీర్ఘకాలం సీఈఓగా పనిచేసి ఇటీవల పదవీ విరమణ పొందిన గుమ్మడి అప్పలరాజు గౌరవార్థం గురువారం సత్కార సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహకారసంఘం అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు,రైతు సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, అప్పలరాజు రైతు సమస్యల పరిష్కా రానికి, సహకారసంఘం అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. అలాగే ఆయన పేద విద్యార్థులకు పుస్తకాలు, ఫీజులు చెల్లించడం,ఆపదలో ఉన్న వారికి వైద్య సహాయం,ఆర్థిక సహకారం అందించడం వంటి సేవా కార్యక్రమాల్లో ముందుండే వారని ప్రశంసించారు. సహకారసంఘం మాజీ అధ్యక్షులు బాలకృష్ణరాజు,సలాది సత్యనారాయణ, సమనాశి సోమన్న, సాగునీటి సంఘాల అధ్యక్షుడు పేపకాయల బాడ్జి, మాజీ సర్పంచ్ వనుం వీరబ్రహ్మం,జగన్నాధగిరి వీఆర్వో తదితరులు పాల్గొని అప్పల రాజును ఘనంగా సన్మానించారు. సీఈఓగా 30 సంవత్సరాలపాటు అదే సొసైటీలో విధులు నిర్వర్తించి, అదే చోట పదవీ విరమణ చేయడం విశేషమని వక్తలు పేర్కొన్నారు. అప్పలరాజు సేవలు భవిష్యత్ సహకార సంఘ సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తాయని వారు అభినందించారు.

## పెదవలస ఫీడర్ లైన్‌పై మరమ్మతులు - నేడు విద్యుత్ నిలిపివేత



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్ 23:**గూడెం కొత్తవీధి మండలంలోని రింతాడ, సంకాడ, పెదవలస, దేవరపల్లి, లకవరపుపేట, ధామనపల్లి పంచాయతీలలో అక్టోబర్ 24న (శుక్రవారం) ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పాడేరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. వేణుగోపాల్ తెలిపారు. 11 కేవీ పెదవలస ఫీడర్ లైన్‌పై మరమ్మత్తు పనులు చేపడుతున్నందున ఈ నిలిపివేత ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమయంలో ప్రజలు విద్యుత్ శాఖకు సహకరించాలని అనవసర ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరారు.

## PHC ని సందర్శించిన ఎంపిడిఓ,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొంద్రు మరిడయ్య.....



**నాతవరం, పెన్ పవర్ ( అక్టోబర్ 23):** మండలంలో గల గునుపూడి పిహెచ్సి ని గురువారం మండల అభివృద్ధి అధికారి ఎం.సత్య శ్రీనివాస్, ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంద్రు మరిడియా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పి హెచ్ సి ఇన్చార్జిగా సేవలందిస్తున్న నర్సీపట్నం ఏరియా హాస్పటల్ సైకాలజిస్ట్ డా.రాజు,ఎం పి హెచ్ ఈ ఓ బాలాజీ సింగ్ ని హాస్పటల్ పనితీరును అడిగి తెలుసుకోవడమే కాకుండా అన్నివార్డులు తిరిగి చూసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా సరైన సౌకర్యాలు,వైద్యం అందించాలని సూచించారు. హాస్పటల్ ప్రహరీ గోడ కూలిపోయిన విషయాన్ని ఎంపిడిఓ స్వయంగా పరిశీలించారు. గోడ నిర్మాణానికి 2.5 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. గునుపూడి పి హెచ్ సి లో పని చేస్తున్న ఫార్మసిస్ట్ ని వారంలో 3 రోజులు నాతవరం డిప్టేషన్ వేయడం వల్ల గునుపూడిలో సేవలకు ఇబ్బందిగా ఉందని ప్రతి రోజు రోగులకు ఇచ్చిన మందులు లిస్టు అంతర్జాలంలో పొందుపరచడం ఇబ్బందిగా ఉందన్న విషయాన్ని జిల్లావైద్య అధికారివారికి తెలియజేసి పూర్తి సేవను గునుపూడికి అందించేలా చేయాలని హాస్పటల్ సిబ్బంది కోరారు. అలాగే హాస్పిటల్లో గోడకు ఆనుకొని కొంతమంది నిర్మాణాలు చేపడుతున్న విషయాన్ని ఎంపిడిఓ దృష్టికి ఎగ్జిక్యూటివ్ అధికారి తీసుకువచ్చారు. ఎంపిడిఓ నిర్మాణ నిర్వాహకులతో మాట్లాడి మూడు రోజుల్లో సమస్యను పరిష్కరించాలని చెప్పడం జరిగింది.

## గూడెం కొత్తవీధి సీఐ వరప్రసాద్ బదిలీ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,అక్టోబర్ 23:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న వరప్రసాద్‌ను బదిలీ చేస్తూ విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి ఆదేశాలు జారీ చేశారు. సుమారు ఏడాదిగా గూడెం కొత్తవీధి సీఐగా సేవలందించిన వరప్రసాద్‌ను విశాఖ సిటీకి బదిలీ చేసినట్లు తెలిసింది. వరప్రసాద్ స్థానంలో కొత్త సీఐని ఇంకా నియమించలేదని పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. బదిలీ ఆదేశాల అనంతరం స్టేషన్ సిబ్బంది వరప్రసాద్‌కు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది, జీకే వీధి మీడియా ప్రతినిధులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ హెచ్. అన్నాజీ రావు,ఎస్ఐ సురేష్,ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "ప్రాజెక్ట్ వద్దు - భూములు ముద్దు" నినాదంతో అటవీ అనుమతులకు వ్యతిరేకంగా వినతి పత్రం

చింతపల్లి డీఎఫ్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు



**గూడెం కొత్త వీధి, ,అక్టోబర్ 23:**"ప్రాజెక్ట్ వద్దు – భూములు ముద్దు" అనే నినాదంతో, సీలేరులో నిర్మించనున్న పంపు స్టోరేజ్ ప్రాజెక్టుకు అటవీ అనుమతులు ఇవ్వరాదని డిమాండ్ చేస్తూ పేసా కమిటీ సభ్యులు గ్రామస్తులు చింతపల్లి అటవీ అధికారిని బుధవారం కలిశారు. ప్రాజెక్టు కారణంగా ఆదివాసీల జీవనాధారమైన భూములు కోల్పోతున్నాయని, ఈ భూములపై వారు తాలూకు హక్కులను నిరాకరించరాదని వారు కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రాజెక్టుకు వ్యతిరేకంగా తమ అభిప్రాయాన్ని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పేసా ఉపాధ్యక్షుడు బతుల సిద్దార్థ్ మార్క్, డిఎల్ఓ రాష్ట్ర అధ్యక్షుడు మార్క్ రాజు, డిఎల్ఓ జిల్లా అధ్యక్షుడు మనోజ్, గ్రామస్తులు భాస్కర్, లక్ష్మి,మాజీ సర్పంచ్ చెల్లమ్మ పాల్గొన్నారు.

## విజ్ఞాన్ దువ్వాడలో మహిళల కోసం సైబర్ సెక్యూరిటీ సవాళ్లపై అవగాహన కార్యక్రమం



**కూర్మాన పాలెం: పెన్ పవర్, అక్టోబర్ 24:**



దువ్వాడ విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మహిళల సాధికారత మరియు రక్షణ విభాగం మరియు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం సంయుక్తంగా సైబర్ సెక్యూరిటీ ఛాలెంజెస్ ఫర్ ఉమెన్ అనే అవగాహన కార్యక్రమాన్ని ఈరోజు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సుమారు 800 మందికి పైగా విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా విశాఖపట్నం పోలీస్ కమిషనర్, శంక బ్రతా బాగ్చి ఐపీఎస్ పాల్గొన్నారు. ఆధునిక డిజిటల్ యుగంలో మహిళలు సైబర్ నేరాలకు ఎక్కువగా గురయ్యే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మహిళలు సోషల్ మీడియాలో లేదా ఆన్‌లైన్ ప్లాట్‌ఫార్మ్‌లలో తమ వ్యక్తిగత సమాచారాన్ని పంచుకునే ముందు ఆచితూచి వ్యవహరించాలని సూచించారు. సైబర్ మోసాలు, ఆన్‌లైన్ బ్లాక్‌మెయిలింగ్, ఫేక్ ప్రొఫైల్‌ల వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు అవగాహన, జాగ్రత్తలు, మరియు సాంకేతిక పరిజ్ఞానం అవసరమని ఆయన వివరించారు. సైబర్ నేరాలను నివారించాలంటే ప్రతి మహిళా సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం పెంపొందించుకోవాలి. ఏదైనా అనుమానాస్పద చర్యలు కనిపిస్తే వెంటనే పోలీసు సైబర్ హెల్ప్‌లైన్ 1930కి సమాచారం ఇవ్వాలి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.జె.సుధకార్ మాట్లాడుతూ సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. టెక్నాలజీని వాడుకొని నేరగాళ్లు డబ్బులు దోచుకుంటున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర యాప్‌లు, లింకులు, ఈ మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారు. ఫోనలలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోనపే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించవద్దు అని కమిషనర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా రెక్టర్ డాక్టర్ వి. మధుసూధన రావు మాట్లాడుతూ సైబర్ నేరగాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. అనవసరపు లింకులను ఓపెన్ చేయడం ద్వారా స్వయంగా కష్టాల్లోకి నెట్టబడతారు. విద్యార్థులకు అపరిచితులు ఫోన్ కాల్స్ ద్వారా పరిచయం చేసుకుని తర్వాత మోసం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంది. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.జె.సుధకార్ , రెక్టర్ డాక్టర్ వి. మధుసూధన రావు , డీన్స్, వివిధ విభాగాదిపతులు, అధ్యాపకులు ఇంతటి గొప్ప అవకాశం విద్యార్థులకు ఇచ్చిన పోలీస్ కమిషనర్ శంక బ్రతా బాగ్చి ఐపీఎస్ ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభం.

- మిగిలిన 10 మెడికల్ కాలేజీలు పూర్తిస్థాయిలో నిర్మాణ పనులు పూర్తి చేయాలి.
- మెడికల్ కాలేజీల ప్రైవేటు కరణ ఆపాలి.





**గుమ్మలక్ష్మీపురం, కురుపాం.అక్టోబర్ 23.పెన్ పవర్.**
మండలంలో గల నీలకంఠాపురం పంచాయతీ పరిధిలో గల 4 పంచాయతీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు. మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్ప శ్రీ వాణి. వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు చత్రుచర్ల పరీక్షత్ రాజు ఆధ్వర్యంలో గురువారం నాడు కురుపాం మండల కన్వీనర్,ఇంటి కుప్పల గౌరీ శంకర్రావు సంతకాల సేకరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గౌరీ శంకర్ మాట్లాడుతూ. గత వైయస్సార్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి హయాంలో 17 మెడికల్ కాలేజీలు కట్టించడం జరిగింది అందులో ఏడు మెడికల్ కాలేజీలు పూర్తి స్థాయిలో ఉన్నాయని. అందులో ఇంకా 10 కాలేజీలు సగంలో పనులు ఆగిపోయాయని. వాటిని ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం యధావిధిగా పనులు ప్రారంభించి పూర్తిస్థాయిలో నిర్మించాలని ఆయన అన్నారు. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయాలని దురుద్దేశంతో ముందుకెళ్తుందని ఈ ప్రైవేటీకరణ తక్షణమే ఆపాలని డిమాండ్ చేస్తూ కోటి సంతకాల సేకరణ చేయడం జరుగుతుందని గౌరీ శంకర్రావు అన్నారు. వైయస్సార్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక విజినరి ఉన్న నాయకుడని కావున ముందు చూపుతోనే ఈ మెడికల్ కాలేజీలు నిర్మించాలని ఉద్దేశంతో గొప్ప కార్యక్రమం ప్రారంభించారని దానికి ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం విరుద్ధంగా ప్రైవేటీకరణ చేయడానికి తోడ్పడుతుందని ఈ విషయంలో ప్రజలు ఊరుకునేది లేదని తక్షణమే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ప్రజా ఉద్యమంగా మారే ప్రమాదం ఉందని మండల కన్వీనర్ గౌరీ శంకర్రావు అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ బిడ్డక అనాజీ రావు. మాజీ ఏఎంసీ నిమ్మల వెంకట్రావు. సర్పంచ్ అడ్డాకుల మన్మధరావు. ఎంపీటీసీ బిడ్డిక రాజేశ్వరి. ఇంటి కుప్పల రామకృష్ణ. వైస్ సర్పంచు రమేష్. మాజీ సర్పంచ్ అర్జున్. మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మావోయిస్టు బంద్ పిలుపుతో ముమ్మర వాహన తనిఖీలు



వాహన తనిఖీలు నిర్వహిస్తున్న కొయ్యూరు సీఐ,ఎస్ఐలు

**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 23** ఈ నెల 24న మావోయిస్టులు బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో కొయ్యూరు పోలీసులు అప్రమత్తమయ్యారు.
గురువారం మండలంలోని పలుచోట్ల కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, మంప కొయ్యూరు ఎస్సైలు శంకర్రావు కిషోర్ వర్మ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి విడిచిపెడుతున్నారు, అలాగే కొత్త వ్యక్తులను ఆరా తీసి వదిలి పెడుతున్నారు వారి వద్ద వస్తువులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి విడిచిపెట్టడంతోపాటు కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానస్పదంగా తిరిగినట్లయితే తమకు సమాచారం అందివ్వాలని వారు కోరారు.

### కిషాన్ దారెటు: ఇషాన్ కోసం ముంబై ఎదురుచూపులు..

## ట్రేడింగ్‌లో ఆసక్తి చూపిస్తున్న మరో రెండు జట్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్ ప్లేయర్ల వేలానికి ఇంకా చాలా సమయం ఉన్నా తమకు నచ్చిన ఆటగాళ్లను జట్టులోకి తీసుకునేందుకు ఫ్రాంచైజీలు తెరవెనుక ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్లేయర్ల ట్రేడింగ్ విండో ఓపెన్ అవడంతో ఫ్రాంఛైజీలు ఆటగాళ్ల బదిలీ కోసం చర్చలు మొదలుపెట్టాయి. ఈ ట్రేడ్ మార్కెట్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ డ్యాషింగ్ వికెట్ కీపర్ - బ్యాటర్ ఇషాన్ కిషన్ అత్యంత డిమాండ్‌లో ఉన్న ఆటగాడిగా నిలిచాడు. ఇషాన్ కిషన్‌ను తిరిగి తమ జట్టులోకి తీసుకురావడానికి ఐదుసార్లు చాంపియన్ అయిన ముంబై ఇండియన్స్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

ముంబైతో పాటు పాటు కేకేఆర్, రాజస్తాన్ రాయల్స్ కూడా సన్ రైజర్స్‌ను సంప్రదించినట్టు తెలుస్తోంది. అయితే, ప్రస్తుతానికి ట్రేడ్ విషయంలో సన్‌రైజర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ మూడు జట్లూ తమ టాపార్డర్‌లో వికెట్ కీపర్-బ్యాటర్ కోసం చూస్తున్నాయి. ముంబై టీమ్‌కు నాణ్యమైన ఇండియా వికెట్ కీపర్-%-%బ్యాటర్ చాలా అవసరం. ఇషాన్ రాకతో ముంబై తుది జట్టులో మరో ఫారిన్ ప్లేయర్‌ను తీసుకునే అవకాశం దక్కుతుంది. అంతేకాక హార్దిక్ పాండ్యా తర్వాత జట్టు పగ్గాలు చేపట్టడానికి టాపార్డర్‌లో సుదీర్ఘకాలం ఉండే ఓ యంగ్ ఇండియన్‌గా ఇషాన్ సరిగ్గా సరిపోతాడని ముంబై భావిస్తోంది. కేకేఆర్ జట్టుకు ఫారిన్ కీపర్లు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడం, రాయల్స్ టీమ్‌లో సంజు శాంసన్ భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధత వంటి కారణాల వల్ల కిషన్ ఆ ఫ్రాంచైజీలకూ కీలక టార్గెట్‌గా మారాడు. ఈ ట్రేడ్ రేసులో ముంబై ముందంజలో ఉన్నప్పటికీ, మిగతా ఫ్రాంఛైజీల నుంచి కూడా గట్టి పోటీ ఎదురవుతోంది. అయితే, గత సీజన్ వేలంలో రూ.11.25 కోట్లకు కొనుగోలు చేసిన ఇషాన్ కిషన్‌ను వదులుకోవడానికి సన్‌రైజర్స్ సుముఖంగా లేదని ప్రాథమిక చర్చల ద్వారా తెలుస్తోంది. అయినప్పటికీ, ట్రేడ్ డీల్ అనేది పూర్తిగా ముంబై, హైదరాబాద్ మధ్య జరిగే చర్చలు, ఆటగాడి తుది నిర్ణయంపై ఆధారపడి ఉండనుంది. ఇక, ఐపీఎల్ మినీ-వేలానికి ముందు అన్ని ఫ్రాంఛైజీలు తమ రిటెన్షన్ జాబితాలను నవంబర్ 15లోగా సమర్పించాల్సి ఉంటుంది. ఈ గడువులోగా ఇషాన్ కిషన్ ట్రేడ్ డీల్ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది.

# సరిపోని పోరాటం: అడిలైడ్ వన్డేలోనూ ఓడిన టీమిండియా.. సిరీస్ ఆస్ట్రేలియా కైవసం





**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో ముగిసిన రెండో వన్డేలో టీమిండియా ఓడిపోయింది. ఒక మాదిరి ఛేజింగ్ లో ఆసీస్ థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. గురువారం (అక్టోబర్ 23) అడిలైడ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో ఆస్ట్రేలియా 2 వికెట్ల తేడాతో భారత జట్టుపై విజయం సాధించింది. షార్ట్ (74) తో పాటు కొనొల్లి (61), మిచెల్ ఓవేన్ (36) బ్యాట్ ఝుళిపించడంతో ఆసీస్ ఉత్కంఠ విజయాన్ని అందుకుంది. ఈ విజయంతో ఆస్ట్రేలియా మూడు మ్యాచ్ ల వన్డే సిరీస్ ను ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0 తేడాతో కైవసం చేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా 46.2 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 265 పరుగులు చేసి గెలిచింది.

265 పరుగుల టార్గెట్ తో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ఆరంభంలో పరుగులు చేయడానికి ఇబ్బంది పడింది. టీమిండియా బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో స్కోర్ నత్తనడకన సాగింది. క్రీజ్ లో ఉన్నంత వరకు ఇబ్బందిపడిన కెప్టెన్ మార్ష్ (11)ను అర్షదీప్ సింగ్ ఔట్ చేశాడు. కాసేపటికే ట్రావిస్ హెడ్ (28)ను హర్షిత్ రానా పెవిలియన్ కు పంపాడు. దీంతో 54 పరుగులకే ఆస్ట్రేలియా తమ ఓపెనర్లను కోల్పోయింది. ఈ దశలో ఆసీస్ ను రెన్ షా, షార్ట్ ఆదుకున్నారు. జాగ్రత్తగా ఆడుతూ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మూడో వికెట్ కు 55 పరుగులు జోడించి పరిస్థితిని కాస్త చక్కదిద్దారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని అక్షర్ పటేల్ విడగొట్టాడు. ఒక అద్భుతమైన బంతికి రెన్ షా (30) ను బౌల్డ్ చేశాడు. వికెట్ కీపర్ క్యారీని సుందర్ బౌల్డ్ చేయడంతో ఆస్ట్రేలియా 134 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడినట్టు అనిపించింది. ఈ సమయంలో షార్ట్ కు జత కలిసిన కొనొల్లి జాగ్రత్తగా ఆడుతూ ఇన్నింగ్ ను ముందుకు తీసుకెళ్లారు. ఆరంభంలో ఇబ్బందిపడిన ఈ జోడీ ఆ తర్వాత స్వేచ్ఛగా బ్యాట్ ఝుళిపించారు. ఐదో వికెట్ కు 55 పరుగులు జోడించి ఇండియాను కంగారు పెట్టారు. కరెక్ట్ టైమ్ లో హర్షిత్ రానా టీమిండియాకు వికెట్ అందించాడు. ఒక షార్ట్ బాల్ తో హాఫ్ సెంచరీ చేసి ఊపు మీదున్న షార్ట్ (74) ను ఔట్ చేశాడు. మ్యాచ్ ఆసక్తికరంగా మారిందన్న సమయంలో కొనొల్లి, ఓవెన్ భారీ షాట్లతో చెలరేగి ఆసీస్ కు విజయాన్ని అందించారు. ఇండియా బౌలర్లలో హర్షిత్ రానా, రెండు వికెట్లు పడగొట్టాడు. సుందర్, అక్షర్ పటేల్, అర్షదీప్ సింగ్ తలో వికెట్ తీసుకున్నారు. సుందర్, సిరాజ్ లకు తలో వికెట్ దక్కింది. ఇరు జట్ల మధ్య మూడో వన్డే శనివారం (అక్టోబర్ 25) సిడ్నీ వేదికగా జరుగుతుంది.

**రోహిత్, అయ్యర్ హాఫ్ సెంచరీలు:**

టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఇండియాకు మంచి ఆరంభం లభించలేదు. ఆరంభంలో ఆసీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పరుగులు రాలేదు. ఇన్నింగ్స్ ఏడో ఓవర్లో బార్ట్ లెట్ టీమిండియాకు డబుల్ స్ట్రోక్ ఇచ్చాడు. ఇన్నింగ్స్ ఏడో ఓవర్ తొలి బంతికి 9 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద గిల్ లాంగాఫ్ లో బౌండరీ కొట్టడానికి ప్రయత్నించి మార్ష్ కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అదే ఓవర్ ఏడో ఓవర్ ఐదో బంతికి బార్ట్ లెట్ వేసిన అద్భుతమైన ఇన్ స్వింగ్ ధాటికి ఎల్బీడబ్ల్యూ రూపంలో విరాట్ కోహ్లీ వెనుదిరిగాడు. దీంతో ఇండియా తొలి 10 ఓవర్లు ముగిసేసరికి 2 వికెట్ల నష్టానికి 29 పరుగులు మాత్రమే చేయగలిగింది.

వరుసగా రెండు వికెట్లు పడడంతో ఇండియా ఒత్తిడిలో పడింది. ఈ దశలో ఆసీస్ బౌలర్లు టీమిండియాపై మరింత ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. దీంతో రోహిత్, అయ్యర్ పరుగులు చేయడానికి తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. తొలి ఓవర్లలో ఇండియా కేవలం 29 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆ తర్వాత ఒక్కసారిగా మన బ్యాటర్లు బ్యాట్ కు పని చెప్పారు. వరుస బౌండరీలతో హోరెత్తించారు.

మిచ్లే ఓవెన్ బౌలింగ్ లో రోహిత్ శర్మ మూడు బంతుల వ్యవధిలో రెండు సిక్సర్లు బాది ఆధిపత్యం చూపించాడు. ఈ క్రమంలో ఇద్దరూ తమ హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకున్నారు.

భారీ స్కోర్ ఖాయమనుకుంటే ఆస్ట్రేలియా మరోసారి పుంజుకుంది. స్వల్ప వ్యవధిలో రోహిత్ శర్మ (73), శ్రేయాస్ అయ్యర్ (61), కేఎల్ రాహుల్ (11) వికెట్లు పడగొట్టి మరోసారి ఇండియాను కష్టాల్లో పడేసింది. స్టార్క్ రోహిత్ ను ఔట్ చేస్తే.. ఆ తర్వాత జంపా తన స్పిన్ మ్యాజిక్ తో అయ్యర్, రాహుల్ ను బౌల్డ్ చేశాడు. ఈ దశలో అక్షర్ పటేల్, వాషింగ్ టన్ ఆరో వికెట్ కు 39 పరుగులు జోడించి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు. క్రీజ్ లో ఉన్నంతవరకు అద్భుతంగా ఆడిన అక్షర్ స్టార్క్ పట్టిన ఒక స్టన్నింగ్ క్యాచ్ కు పెవిలియన్ కు చేరాడు. చివర్లో హర్షిత్ రానా, అర్షదీప్ సింగ్ వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడుతూ జట్టు స్కోర్ ను 250 పరుగులు దాటించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో జంపా నాలుగు వికెట్లు పడగొట్టాడు. బార్ట్ లెట్ మూడు.. స్టార్క్ రెండు వికెట్లు పడగొట్టారు.

# 2026 మిడ్ లో తారక్-త్రివిక్రమ్ !







అన్ని అనుకున్నట్లు జరిగితే యంగ్ టైగర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా త్రివిక్రమ్ ప్రాజెక్ట్ పట్టాలెక్కాలి. కానీ ఇండస్ట్రీలో లెక్కలు మారుతాయి గా. అదే లెక్క ఈ కాంబినేషన్ లోనూ మారింది. అనూహ్యంగా తారక్ తో ప్రశాంత్ నీల్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ పట్టాలెక్కించడంతో? సీన్ మొత్తం మారింది. త్రివిక్రమ్ తెరకెక్కించాల్సిన మైథలాజికల్ చిత్రం వాయిదా పడింది. దీంతో గురూజీ ఈ గ్యాప్ లో విక్టరీ వెంకటేష్ తో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా ఇప్పటికే ప్రారంభమైన సంగతి తెలిసిందే. రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలైంది.

-డ్రాగన్ -

**ఓ కొలిక్కి వచ్చిన తర్వాత:**

ఈ సినిమా అన్ని పనులు పూర్తి చేసుకుని వచ్చే ఏడాది మిడ్ కల్లా రిలీజ్ కానుందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తారక్-గురూజీ ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలవుతుంది? అన్నది లీక్ అయింది. వెంకీ ప్రాజెక్ట్ పూర్తయిన వెంటనే గురూజీ తో తారక్ సినిమా కూడా మొదలవుతుందన్నది తాజా సమాచారం. %-%డ్రాగన్ - అప్పటికీ షూటింగ్ సహా పోస్ట్ ప్రొడక్షన్ కూడా ముగింపు దశకే చేరుకుంటుంది. రిలీజ్ అయినా అవ్వకపోయినా? ఆ సినిమా రిలీజ్ తో సంబంధం లేకుండా గురూజీ సినిమాకు తారక్ డేట్లు కేటాయించాలని డిసైడ్ అయ్యాడని ఆయన సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది.

**ఇప్పటికే మొదలైన ప్రిపరేషన్:**

మైథలాజికల్ కాన్సెప్ట్ కావడంతో? ఈ సినిమా కు కూడా తారక్ ఎక్కువగా డేట్లు కేటాయించాల్సి వస్తోందిట. ఈ సిని మా షూటింగ్ ఓ కొలిక్కి వచ్చే వరకూ మరో సినిమా మొదలు పెట్ట కూడాదని తారక్ కూడా స్ట్రాంగ్ గా ఉన్నాడుట. గురూజీ సినిమాకు సంబంధించి తారక్ ఇప్పటికే సన్నధం అవ్వడం మొదలు పెట్టాడు. %-%డ్రాగన్%-% షూటింగ్ తో సంబంధం లేకుండా పాత్ర పరంగా సిద్దమవ్వడం కోసం గురూజీ ఇచ్చిన పుస్తకాలు చదువుతోన్న సంగతి తెలిసిందే. పాత్రలో ఆత్మను పట్టుకునే ప్రక్రియలో భాగంగా తారక్ ముందొస్తు ప్రిపరేషన్ కనిపిస్తోంది.

**గురూజీ నుంచి మినహాయింపు ఉంటుందా:**

పాత్ర లుక్ పరంగా ఎలాంటి ట్రాన్సపర్మేషన్ అవసరం అవుతుంది? అన్నది జనవరి ముగింపు కల్లా గురూజీ సూచిస్తాడని వినిపిస్తోంది. మరి త్రివిక్రమ్ సిద్ధం చేస్తన్న ప్రణాళిక పక్కాగా అమలవుతుందా? మధ్యలో ఏవైనా డిస్టబెన్సెస్ ఎదురవుతాయా? అన్నది అప్పటి సందర్భాన్ని బట్టి కనిపిస్తుంది. %-%డ్రాగన్%-% కోసం తారక్ లుక్ ఇప్పటికే మారిన సంగతి తెలిసిందే. బాగా సన్నమయ్యాడు. భారీ యాక్షన్ చిత్రం కావడంతో? అదనంగా శ్రమించాల్సి వస్తోంది. మరి ఇలాంటి కసరత్తుల నుంచి గురూజీ మనిహాయింపు ఇస్తాడా? ఆయనా సానబెడతాడా? అన్నది చూడాలి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com